RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 19, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 20 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## హోర్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు



- హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మిగతా 2లో

### అమెరికా దిగ్బంధనం కొనసాగితే
## హర్మూజ్‌ను మళ్లీ మూసేస్తాం



- హర్మూజ్‌పై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తామన్న ట్రంప్
- దిగ్బంధనం ఎత్తేయకుంటే జలసంధిని మళ్లీ మూసేస్తామని ఇరాన్ హెచ్చరిక
- వాణిజ్య నౌకల కోసం మార్గం తెరిచామంటూ ఇరాన్ ప్రకటన
- సోషల్ మీడియా కాదు, క్షేత్రస్థాయే నిర్ణయిస్తుందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. హర్మూజ్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని మిగతా 2లో

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.



- ట్రంప్‌నకు... పోప్ చురకలు
- పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- యుద్ధాలు చేయడానికి బిలియన్ల ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు.

పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలు చేయడానికి బిలియన్ల ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు. మిగతా 2లో

## దక్షిణాదికి కాంగ్రెస్ చారిత్రక ద్రోహం



- మహిళా బిల్లును అడ్డుకోవడంపై బండి సంజయ్ నిప్పులు
- దక్షిణాది రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్పు
- విపక్షాల ద్వంద్వ నీతిని ఎండగట్టిన మంత్రి
- లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, ఇండి మిగతా 2లో

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు
# మేం వ్యతిరేకం కాదు

**వాళ్లకు పట్టిన పరిస్థితే చంద్రబాబుకు...**

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నాది..**

**మా మధ్య చిచ్చు పెట్టకండి..**

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా**

- 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం
- దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా: సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని సీఎం రేవుంత్ రెడ్డి అన్నారు.
- బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్, మహారాష్ట్ర మాజీ సీఎం ఏక్ నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని, భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.
- భవిష్యత్‌లో బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పెడతారని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన..శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు.



బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని సీఎం రేవుంత్ రెడ్డి అన్నారు. బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్, మహారాష్ట్ర మాజీ సీఎం ఏక్ నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని, భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మిగతా 2లో

## గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నా స్పందన లేదు



- రైతులేమన్నా గానీ రాజకీయాలే ముఖ్యమన్నట్టు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.
- రైతుల గురించి ఆలోచన లేదు, చదువుకునే యువకుల గురించి ఆలోచన లేదు.. గురుకులాల్లో పిల్లలు చనిపోతుంటే ఆలోచన లేదు.
- గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నరు. బీదవాళ్లే కదా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పిల్లలే కదా.. విషాహారం తిని చనిపోతుంటే కనీసం స్పందన కూడా లేదు ఈ ప్రభుత్వానికి అని ధ్వజమెత్తారు

రైతులేమన్నా గానీ రాజకీయాలే ముఖ్యమన్నట్టు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

### విపక్షాలన్నీ ఏకమైతే
# ప్రభుత్వానికి ఓటమి తప్పదు

**ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం: ప్రియాంకా గాంధీ**

- మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ని ప్రియాంక ఆసక్తికర వ్యాఖ్యలు
- ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన పెద్ద విజయమని వ్యాఖ్య
- ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయన్న ప్రియాంక
- - రేవంత్ రెడ్డికి ప్రియాంక అభినందనలు- ప్రతిపక్ష ఐక్యతకు మద్దతుగా నిలిచినందుకు ప్రియాంకకు సీఎం కృతజ్ఞతలు



లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది



- ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్
- కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ
- కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం
- కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ
- జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో మిగతా 2లో

### మహిళా బిల్లును వ్యతిరేకించి
# విపక్షాలు పెద్ద తప్పు చేశాయి

**విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు: ప్రధాని మోదీ**

- విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయి: ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు.



131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. శనివారం జరిగిన మిగతా 2లో

## రేవంత్ హైబ్రిడ్ ఫార్ములా.. ఎంఐఎం ప్లాన్: కిషన్ రెడ్డి



- డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- డీలిమిటేషన్‌పై తెలంగాణ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు.

డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ నేతలు మిగతా 2లో

### అది హైబ్రిడ్ కాదు
# క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం

**తేజస్వి సూర్య మాటలకు గుండెలు రగిలిపోతున్నాయి**

**మేమే ఉంటే మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం**

**కార్యకర్తలకు కొట్లాటలు.. మీకు విందులా?**

- హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైంది
- రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.
- జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు.
- ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.
- రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి గారి చేరిక ఒక సజీవ సాక్ష్యం అన్నారు.



రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే మిగతా 2లో

### రేవంత్ సభను విజయవంతం చేయాలి: శ్రీధర్ బాబు



- సోమవారం కాటారంలో సీఎం రేవంత్ కార్యక్రమం
- మంథని క్యాంప్ కార్యాలయంలో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం
- కార్యక్రమంలో పాల్గొననున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమాన్ని చారిత్రాత్మక మిగతా 2లో

## హార్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు

చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధి తెరుచుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హార్ముజ్ జలసంధి తెరుచుకోవడం లేదా త్వరలో పూర్తిగా అందుబాటులోకి రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని ట్రంప్ తెలిపారు. చైనాలో జరగబోయే తమ సమావేశం ప్రత్యేకంగా.. చారిత్రాత్మకంగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలుసుకునేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని.. ఈ సమావేశంతో చాలా విషయాలు సాధ్యమవుతాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.అధ్యక్షుడు ట్రంప్ మే నెలలో చైనాలో పర్యటించనున్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక దక్షిణాసియాకు రావడం ఇదే తొలిసారి. చైనాతో పాటు పాకిస్థాన్‌లో కూడా పర్యటించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరితే సంతకాలు చేసేందుకు పాకిస్థాన్‌లో కూడా పర్యటిస్తానని ట్రంప్ పేర్కొన్నారు.ఫిబ్రవరి 28న ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హతమయ్యారు.

## అమెరికా దిగ్బంధనం కొనసాగితే హర్మ్యాజ్‌ను మళ్లీ మూసేస్తాం

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్దిసేపటికే, ఇరాన్ నుంచి తీవ్రమైన హెచ్చరిక వెలువడింది. దిగ్బంధనం కొనసాగితే హర్మ్యాజ్ జలసంధిని మళ్లీ మూసివేయాల్సి వస్తుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ స్పష్టం చేశారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఘలీబాఫ్.. "నిర్ణీత మార్గంలో, ఇరాన్ అనుమతితో మాత్రమే హర్మ్యాజ్ జలసంధి గుండా ప్రయాణాలు సాగుతాయి. దిగ్బంధనం కొనసాగితే, ఈ జలసంధి తెరిచి ఉండదు" అని హెచ్చరించారు. అబద్ధాలతో వారు యుద్ధం గెలవలేదని, చర్చల్లోనూ వారికి ఏమీ దక్కదని ఆయన అన్నారు. జలసంధి తెరిచి ఉంటుందా? లేక మూసి ఉంటుందా? అనే విషయాన్ని క్షేత్రస్థాయి పరిస్థితులు నిర్ణయిస్తాయని, సోషల్ మీడియా కాదని ఘలీబాఫ్ వ్యాఖ్యానించారు. గంట వ్యవధిలోనే ట్రంప్ ఏడు అబద్ధపు ప్రచారాలు చేశారని ఆయన ఆరోపించారు.అంతకుముందు లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగుతున్నంత కాలం వాణిజ్య నౌకల రాకపోకలకు హర్మ్యాజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ప్రకటించారు. దీనిపై స్పందించిన ట్రంప్.. ఇరాన్‌తో తమ 'లావాదేవీ' పూర్తయ్యే వరకు నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని, అయితే ఈ ప్రక్రియ చాలా త్వరగా ముగుస్తుందని తెలిపారు.

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పరోక్షంగా ట్రంప్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తిక్కరేస్తే అంతే సంగతులు. ఏవరికైనా వార్నింగ్ ఇస్తారు. ఈ దేశంపైనైనా దాడికి తెగబడతారు. ఇటీవల ఆ జాబితాలో పోప్ లియో–14 చేరారు. ఆయన బలహీన పోప్ అని అతనికి ఆ పదవి తన వల్లే వచ్చిందన్నారు. ఆయన విదేశాంగ విధానం చాలా దారుణమని మితిమీరిన ఉదారవాదం కనబరుస్తున్నారని తెలిపారు. అమెరికా అధ్యక్షున్నే విమర్శించే పోప్ తమ దేశానికి వద్దని విరుచుకపడ్డారు. అయితే ఈ వ్యాఖ్యలకు పోప్ సైతం ఎక్కడా తగ్గకుండా సమాధానం ఇచ్చారు.ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న పోప్ మీడియాలో ఇలా మాట్లాడారు " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.అంతేకాకుండా తమ స్వార్థపు లక్ష్యాలను సాధించడానికి వీరు భగవంతుని పేరు వాడుకోవడం చాలా బాధకరమన్నారు. విధ్వంసం కోసం బిలియన్లు ఖర్చు చేసే వారు విద్య, పునరావాసంపై దృష్టిసారించరు. దేనినైనా నాశనం చేయడానికి ఒక్క క్షణం చాలు. కానీ సరిచేయడానికి ఒక జీవితకాలం కావాలి" అన్నారు. అయితే పోప్ పర్యటనకు అక్కడ విశేష స్పందన లభించింది. బబెండా నగరంలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరయి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఇస్లామిక్, క్రైస్తవ మత నాయకులతో పోప్ లియో ఒక శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## దక్షిణాదికి కాంగ్రెస్ చారిత్రక ద్రోహం

కూటమి దేశ దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక ద్రోహం చేశాయని ఆయన ధ్వజమెత్తారు. వెలుపల "దక్షిణాది గౌరవం" అంటూ నినదించే విపక్షాలు, పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత ప్రయోజనాలను కాపాడే బిల్లును చంపేశాయని ఆయన విమర్శించారు. ఈ మేరకు శనివారం (ఏప్రిల్ 18, 2026) ఆయన 'శ' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు తమ రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం ఉందని బండి సంజయ్ హెచ్చరించారు. జనాభాను నియంత్రించి, విద్య, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల గొంతు నొక్కేలా సీట్ల సర్దుబాటు జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముప్పు నుండి దక్షిణాదిని కాపాడేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఒక రక్షణ కవచంలా 131వ సవరణ బిల్లును తెచ్చిందని, కానీ విపక్షాలు దానిని అడ్డుకుని రాజకీయ స్వార్థాన్ని ప్రదర్శించాయని మండిపడ్డారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ లో స్పష్టమైన హామీ ఇచ్చారని, దక్షిణాది సీట్లను 50 శాతం పెంచేందుకు కూడా సిద్ధమని ప్రకటించినా విపక్షాలు మౌనంగా ఉండిపోయాయని బండి సంజయ్ గుర్తు చేశారు. మహిళలకు న్యాయం చేసే, భవిష్యత్ తరాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రతి ప్రాంతాన్ని రక్షించేందుకు కృషి చేస్తుంటే, విపక్షాలు కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నాయని, ఈ ద్రోహాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు.

## గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నా స్పందన లేదు

బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రైతుల గురించి ఆలోచన లేదు, చదువుకునే యువకుల గురించి ఆలోచన లేదు.. గురుకులాల్లో పిల్లలు చనిపోతుంటే ఆలోచన లేదు. గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నరు. బీదవాళ్లే కదా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పిల్లలే కదా.. విషాహారం తిని చనిపోతుంటే కనీసం స్పందన కూడా లేదు ఈ ప్రభుత్వానికి అని ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి సర్కార్‌కు అసలు ఏం జరుగుతుంది..? ఎలాంటి చర్యలు తీసుకున్నామన్నా ఆలోచన కూడా లేదు. రైతులు చనిపోతుంటే మీరు ధైర్యంగా ఉండండి అని చెప్పే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. యూరియా బుక్ చేసుకుంటే నాగ్‌సాని పల్లెలో ఉన్న రైతుకు కోస్గిలో వచ్చిందట. అక్కడ షాపు దగ్గరికి పోయి తెచ్చుకోవాలట. మరి అక్కడి నుంచి ఇక్కడిదాకా రైతుకు ట్రాన్స్‌పోర్టేషన్ ఎవరిస్తరు రైతుకు. ఇవన్నీ ఏదో ఒకటి చేయాలనే ఆలోచన లేని పనులన్నారు. మరి కేసీఆర్ ఉన్నప్పుడు రైతులకు ఎరువు, యూరియా సమస్యలు ఎందుకు రాలేదు. అంటే చిత్తశుద్ధి ఉన్న నాయకుడు ఉన్నడు కాబట్టి రైతులకు వర్షం పడే కంటే రెండు నెలల ముందే కేసీఆర్ ప్రణాళిక వేసుకున్నారన్నారు.

## రేవంత్ హైబ్రిడ్ ఫార్ములా.. ఎంఐఎం ప్లాన్: కిషన్ రెడ్డి

తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు. మహిళల రిజర్వేషన్లకు మజ్లిస్ వ్యతిరేకం అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్ ఫార్ములా.. అసదుద్దీన్ చెప్పినది అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'డీలిమిటేషన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. నార్త్, సౌత్ మధ్య యుద్ధం వస్తుందని మాట్లాడుతున్నారు. ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం చేస్తామని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. రెవెన్యూ ఎక్కువగా వస్తుందని హైదరాబాద్‌లోనే రేవంత్ అసెంబ్లీ సీట్లు పెంచుతారా?. డబ్బు ఎక్కువగా ఉన్న వారికి ఎక్కువ ఓటు విలువ ఇస్తారా? అని ప్రశ్నించారు.మహిళల రిజర్వేషన్లకు మజ్లిస్ వ్యతిరేకం. హైదరాబాద్‌లో తమ సీట్లు పోతాయని మజ్లిస్ భయం. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కుమ్మక్కై తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తన ఫార్ములాను రేవంత్ రెడ్డి ద్వారా అసదుద్దీన్ చెప్పించారు. నియోజకవర్గాలు పెరిగితే మహిళలు, యువతకు కొత్త అవకాశాలు వస్తాయి. కొత్త నాయకత్వం వస్తే తమ పీఠాలు కదులుతాయని మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకుంటున్నారు. ఎంఐఎం మహిళలకు వ్యతిరేక రాజకీయాలు చేస్తోంది. మహిళా రిజర్వేషన్‌కు అడ్డుపడాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఎంఐఎం కలిపింది. మహిళలను అనగదొక్కే పార్టీ మజ్లిస్ పార్టీ' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ రాజకీయ పార్టీ ప్రధాని మోదీ ఫొటోను వాళ్ల ఆఫీసుల్లో పెట్టుకోవాలి. ఏపీలో లోక్‌సభ సీట్లు 25 నుంచి 38కి పెరుగుతాయి. తమిళనాడులో లోక్‌సభ సీట్లు 39 నుంచి 59కి పెరుగుతున్నాయి. సౌత్‌లో పెరిగినట్టుగానే నార్త్‌లో కూడా లోక్‌సభ సీట్లు పెరుగుతాయి. దేశమంతా ఒకే నిష్పత్తిలో సీట్లు పెరుగుతున్నప్పుడు వచ్చిన నష్టమేంటి?. సీట్ల పెంపు, మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని అడ్డుకోవాలి. గెజిట్ నోటిఫై కాకుండా రాజ్యాంగ సవరణ చేయలేం. అన్ని పార్టీలతో మాట్లాడినప్పుడు ఒప్పుకుని పార్లమెంట్‌కు వచ్చాక అడ్డుకోవడమేంటి? అని ప్రశ్నించారు.

## రేవంత్ సభను విజయవంతం చేయాలి: శ్రీధర్ బాబు

విజయవంతం చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథనిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం కాటారంలో జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, ఆయనతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, దానికి రైతు భరోసా పథకమే నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా బాధ్యతలను కేటాయించిన ఆయన, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను, పార్టీ శ్రేణులను కోరారు. కాటారం సభ ద్వారా రైతులకు భరోసా కల్పించడమే కాకుండా, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటి చెప్పబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం వ్యతిరేకం కాదు

బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పెడతారని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్?సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికేనని వాటిని అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలేనన్నారు. 2/3 మెజారిటి వచ్చినంత మాత్రాన అన్నీ చట్టాలు చేయలేం 2/3 మెజారిటీ ఉందని ప్రధానిగా ఉన్న వ్యక్తి తానే రాజునని చట్టం చేసుకుంటే కుదురుతుందా అని ప్రశ్నించారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయి. తానే రాజునని చంద్రబాబు చట్టం తెస్తే ఒప్పుకుంటారా? డిక్టేటర్ షిప్ ని ఎవరూ అంగీకరించరన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన..శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు. మధ్యాహ్నం ఢిల్లీలోనే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కీలక ప్రకటన చేశారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కానేకాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు. ఎన్డీఏ మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకున్నామని, మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని సీఎం రేవంత్ తెలిపారు. రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని మార్చివేసి ఉండేదన్నారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, తాము అందుకు వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు.రాజకీయ అధికారం బీజేపీ దగ్గరున్నా.. ఆర్థిక వనరులు మాత్రం రాష్ట్రాల నుంచే అందుతున్నాయని గుర్తుచేశారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల లోపు 2023 నాటి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే.. అందుకు మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని, సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండికూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. అందుకోసం దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత తానే తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై తమకూ చిత్తశుద్ధి ఉందని, ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలో తేలుతుందన్నారు. కానీ మహిళా రిజర్వేషన్లలోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని డిమాండ్ చేశారు. సోమవారమే పార్లమెంటులో ఆమోదించి, సోమవారం నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించారు.డీలిమిటేషన్ పేరుతో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టొద్దని ప్రధాని నరేంద్రమోదీని కోరారు. తమకు రాజకీయాలకంటే దేశమే ముఖ్యమని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ఓటు హక్కు తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ లాంటి గొప్పనేతలు దేశాన్ని నడిపించారని, బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఇప్పటివరకూ మహిళలకు దక్కలేదని పోల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు. డీలిమిటేషన్ తో పార్లమెంట్ సీట్లను 850కు పెంచి.. బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని పెద్దకుట్ర పన్నిందని రేవంత్ ఆరోపించారు.2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు.ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకుంటామని అన్నారు. మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని అన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు.సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేసి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే పెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో కూడా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని కోరారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య చిచ్చుపెట్టవద్దని ముఖ్యమంత్రి కోరారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లను 850కి పెంచి బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్ర చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరాగాంధీ వంటి గొప్ప నేతలు కాంగ్రెస్ పార్టీ తరఫున దేశాన్ని నడిపించారని, బీజేపీ నుంచి ఇప్పటి వరకు మహిళ పార్టీ అధ్యక్షురాలు కాలేదని విమర్శించారు. ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు.ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు.

# అది హైబ్రిడ్ కాదు క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జగిత్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి గారి చేరిక ఒక సజీవ సాక్ష్యం అన్నారు.నిన్న పార్లమెంటులో జరిగిన రెండు పరిణామాలు తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని హరీశ్ రావు అన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడమేనన్నారు. ఆయన తన వ్యాఖ్యల పట్ల బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ వ్యాఖ్యలను వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గం అని మండిపడ్డారు. తేజస్వి సూర్య మాట్లాడిన మాటలు చూస్తుంటే తెలంగాణ ప్రజల గుండెలు రగిలిపోతున్నాయని కేసీఆర్ నాయకత్వంలో సకల జనులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కించపరుస్తారా? అని నిలదీశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, లోక్‌సభ, రాజ్యసభలో బిల్లులు పాసై, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ప్రజాస్వామిక పద్ధతిలో తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు.కనీస అవగాహన లేకుండా తెలంగాణపై, ఉద్యమంపై బీజేపీ నేతలు విషం చిమ్ముతున్నారని ఒక ఎంపీ తప్పు మాట్లాడితే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం దాన్ని ఖండించాల్సింది పోయి సమర్థించడం దారుణం అన్నారు. బీజేపీ తక్షణమే తేజస్వి వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణ మనోభావాలను దెబ్బతీసిన పార్టీగా బీజేపీ మిగిలిపోతుందన్నారు. నిన్నటి లోక్‌సభ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మన ఎంపీలు సభలో ఉండి ఉంటే తేజస్వికి తెలంగాణ బిడ్డల తరఫున దీటైన, మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం అన్నారు.మన రాష్ట్రం నుంచి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా పెదవులు మూసుకొని మౌనంగా కూర్చున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంటే ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని నిలదీశారు.అదే రాజ్యసభలో ఉన్న ముగ్గురు బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం ప్రాజెక్టులపై అవాకులు చవాకులు పేలిన కేంద్ర జల వనరుల మంత్రికి దీటైన సమాధానం ఇచ్చారని స్పీకర్‌ను కలిసి ఆధారాలు చూపించి రికార్డులను సైతం సవరించారన్నారు. రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య ఉన్న బడే భాయ్ ఛోటే భాయ్ బంధం మరోసారి బట్టబయలైందని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఇళ్లను ముట్టడించాలని బీజేపీ పిలుపునిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీలో బీజేపీ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఇంటికి భోజనానికి వెళ్లారని విమర్శించారు. కార్యకర్తలేమో కొట్లాడుకోవాలి.. మీరేమో విందులు చేసుకోవాలా? అని నిలదీసారుడీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైందని అది హైబ్రిడ్ కాదు క్రాస్ బ్రీడ్ అని సెటైర్ వేశారు. ఈ క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి అర్థమవుతుందో లేదో అని ఎద్దేవా చేశారు. బడే భాయ్?కి భయపడే తెలంగాణను అవమానించిన తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా కనీసం స్పందించలేదన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్లమెంటులో కొట్లాడినట్లు నాటకాలు ఆడుతూ మహిళలకు తీరని ద్రోహం చేశాయని మహిళా బిల్లుకు నిజంగా చట్టబద్ధత కల్పించాలనుకుంటే దాన్ని డీలిమిటేషన్ ప్రక్రియతో ఎందుకు ముడిపెట్టారని ప్రశ్నించారు. బీజేపీకి పార్లమెంటులో 2/3 మెజార్టీ లేదని, 68 సీట్లు తక్కువ ఉన్నాయని ఆ పార్టీకి స్పష్టంగా తెలుసు. కేవలం రాజకీయాల కోసమే, ఎటువంటి చిత్తశుద్ధి లేకుండానే మహిళా బిల్లును తీసుకొచ్చారన్నారు. మహిళా రిజర్వేషన్లపై బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏనాడో నిరూపితమైందని కేసీఆర్ నాయకత్వంలో మొదటి తెలంగాణ శాసనసభలోనే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఘనత మా పార్టీదేనన్నారు.దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# విపక్షాలన్నీ ఏకమైతే ప్రభుత్వానికి ఓటమి తప్పదు

ఈ బిల్లు వీగిపోవడాన్ని ఆమె ప్రజాస్వామ్యానికి దక్కిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు అసలు మహిళల హక్కుల కోసమో లేదా డీలిమిటేషన్ కోసమో తెచ్చింది కాదని ఆమె విమర్శించారు. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ వ్యూహాన్ని తిప్పికొట్టాయని, తద్వారా లోక్‌సభలో అధికార పక్షాన్ని ఓడించగలిగామని ఆమె పేర్కొన్నారు.ఎన్డీయే ప్రభుత్వానికి ఇది ఒక 'చీకటి రోజు' అని ప్రియాంక వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక కీలక బిల్లు లోక్‌సభలో ఓడిపోవడం ఇదే తొలిసారి అని, ఇది వారి వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం ఆడుతున్న రాజకీయ క్రీడను ప్రజలు గమనిస్తున్నారని, విపక్షాల ఐక్యత ఈ ఓటమి ద్వారా స్పష్టమైందని ఆమె పునరుద్ఘాటించారు.నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సంబంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముందుంచడంతోపాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షిణాది రాష్ట్రాల ఐక్యతకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందించారుదిల్లీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా దక్షిణ భారత దేశంతోపాటు ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య విరుద్ధ రాజ్యాంగ సవరణను అడ్డుకోవడం, దేశ భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ ప్రజల తరఫున ప్రియాంకకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఏకగ్రీవంగా ఆమోదం పొందిన మహిళా బిల్లుతో సంబంధం లేకుండా, మహిళా సాధికారత పేరుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, అనవసరమైన డీలిమిటేషన్ అజెండాను ముందుకు తీసుకొచ్చారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సీఎంతో అన్నారు. డీలిమిటేషన్ వెనుక ఉన్న బీజేపీ కుట్రను అడ్డుకున్నామని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో విపక్షంపై బురద జల్లే కుట్ర చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి ఇది మొదటి దెబ్బ అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తాజాగా ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'కేంద్రం తెచ్చిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో ప్రజాస్వామ్యం గెలిచింది. కేంద్ర ప్రభుత్వానికి ఇది మొదటి ఎదురుదెబ్బ. విపక్షాలన్నీ ఏకమైతే ప్రభుత్వానికి ఓటమి తప్పదని నిరూపితమైంది. ఇతర అంశాలతో మహిళా బిల్లును కలపొద్దు.

# మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి

కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి. కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి. రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ఘోరమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కాంగ్రెస్‌తో పలుమార్లు సంప్రదింపులు జరిపాం. అయినా అడ్డుకున్నారు. మహిళా బిల్లును అడ్డుకుని పండుగ చేసుకోవడం దుర్మార్గం. ఈ బిల్లు ఎలా అప్రజాస్వామికమో రాహుల్ గాంధీ చెప్పాలి అని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన కేంద్రం.. మహిళా రిజర్వేషన్లతో పాటు డీలిమిటేషన్ సంబంధిత మొత్తం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే శుక్రవారం సాయంత్రం రాజ్యాంగ సవరణ–131పై లోక్‌సభలో ఓటింగ్ జరగ్గా మెజారిటీ చేరుకోలేక ఆ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్లకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని.. ఎన్డీయే ప్రభుత్వం రాజకీయానికి దిగిందని.. డీలిమిటేషన్ అంశాన్ని ఈ రిజర్వేషన్లతో ముడిపెట్టడంతోనే ఓడించామని విపక్షాలు చెబుతున్నాయి. అయితే డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని.. మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించామని ఇటు కేంద్రం అంటోంది.మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయని మోడీ మండిపడ్డారు. ఇందుకు తప్పకుండా శిక్ష అనుభవిస్తాయని ఆయన హెచ్చరించారు. మహిళలకు తప్పకుండా విపక్షాలు సమాధానం చెప్పి తీరాల్సిందేనన్నారు. ఢిల్లీలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు.అంతకుముందు ప్రధాని మోడీ అధ్యక్షతన దేశ రాజధాని పార్లమెంట్ హౌస్‌లో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం జరిగింది. దేశ భద్రత, ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, వివిధ మంత్రిత్వ శాఖలు చేపట్టిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, దాని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావంపై చర్చించారు. పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడటంతో పాటు, దేశవ్యాప్తంగా విద్యుత్ లభ్యతపై కూడా ప్రధాని అధికారులతో సమీక్షించారు.సామాన్య ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల లభ్యత, ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాపై ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆహారం, ఇంధనం, అలాగే ఇంధనం భద్రతకు సంబంధించి స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలను ఖరారు చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు.కందుల దుర్గేష్ తెలిపారు.

# సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది

దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పొలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీలల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు.అలాగే జగిత్యాల వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తుకు రాలేదు కానీ, ఇప్పుడు కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్విస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల నుంచి ఎవరూ రాకుండా తవ్విస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో బహిరంగ సభలు జరిగాయని, ఇప్పుడు కూడా విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హైట్ మాత్రమే చిన్నది కాదని మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. కాగా, ఎల్లుండి జగిత్యాలలో జరగనున్న బహిరంగ సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికతో జగిత్యాలలో పండగ వాతావరణం నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జగిత్యాలలో పార్టీనేతలతో కలిసి ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. జగిత్యాల సభను ఎలాగైనా అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసిన ఎట్టిపరిస్థితుల్లో సభను విజయవంతం చేసి తీరుతామన్నారు. రెండేళ్ల నుంచి మేడిగడ్డకు వెళ్లేందుకు సీఎంకు సమయం లేదా అని ప్రశ్నించారు. ఈ నెల 20న జరిగే సభకు సాయంత్రం 5.30 గంటలకు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాల చేరుకుంటారని ఆయన రాకకోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన బిల్లు రాజకీయ కుట్రలో భాగమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 న జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు కేసీఆర్ హాజరవుతారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.

# పెబ్బేర్ ఎస్సైగా వెంకటేష్ గౌడ్ బాధ్యతలు




వనపర్తి జిల్లా నేటి శుభోదయ :వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేర్ మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా వెంకటేష్ గౌడ్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ యుగంధర్ రెడ్డి ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి విఆర్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో వనపర్తి పట్టణ టౌన్ ఎస్సైగా, ఖిల్లా గణపురం పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేసిన వెంకటేష్ గౌడ్ నాగర్ కర్నూలు జిల్లాలోని లింగాల పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న సందర్భంగా ఆయన ను పెబ్బేరు ఎస్సైగా బదిలీ చేశారు. శాంతిభద్రతల విషయంలో గతంలోనే పోలీస్ శాఖలో మచ్చలేని అధికారిగా పేరు పొందుతూ నల్లమల్ల అడవి ప్రాంతంలో గిరిజన గిరి పుత్రులతో ఆయన సేవలు విశిష్టంగా అందిస్తూ లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఆయన పేరు ప్రతిష్టలు పొందారు. అలాంటి ముక్కసూటి మనిషి పోలీస్ శాఖలో అంచలంచెలుగా ఎదగాలని పెబ్బేరు మండలంలోని శాంతిభద్రతల విషయంలో ఆయన శక్తివంతం లేకుండా కృషి చేస్తారని ఆ మండల ప్రజలు ఆశిస్తున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ తో పాటు జై గౌడ ఉద్యమ నాయకుడు సుగూరు రాజశేఖర్ గౌడ్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకుడు గౌడ సంఘం నాయకులు నూతన ఎస్సై వెంకటేష్ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంకితభావంతో పనిచేసే ఎస్సైగా వెంకటేష్ గౌడ్ గతంలో వనపర్తి జిల్లాల్లో ఎంతో పేరు ప్రతిష్టలు పొందినట్లు ఆయన సేవలు ఈ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలీసులకు సహకరించాలని రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. పెబ్బేర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న వెంకటేష్ గౌడ్ ను ప్రజా ప్రతిభ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి రవిశంకర్ గౌడ్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఇటీవల బదిలీపై పెబ్బేరు ఎస్సైగా వెంకటేష్ గౌడ్ అనే వార్త కథనాన్ని స్పందిస్తూ ఆయన కొంత ఆలస్యమైన కూడా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని అన్నారు.

### మహిళా శక్తికి విఘాతం కలిగిస్తున్న పార్టీలను

# బహిష్కరిద్దాం! వనంపల్లి శ్రావణ్

**మహేశ్వరం మండల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ మాట్లాడుతూ...కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని లి ఎన్డీఏ ప్రభుత్వంలి, దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించే చారిత్రాత్మక "మహిళా రిజర్వేషన్ బిల్లు" (నారీ శక్తి వందన్ అధినియం)ప్రవేశపెట్టిన సంగతి మనందరికీ తెలిసిందే.అయితే, మహిళా అభ్యున్నతికి బాటలు వేసే ఈ మహోన్నత బిల్లు పట్ల కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) పార్టీలు వ్యవహరించిన తీరు అత్యంత విచారకరం. మహిళలకు రాజకీయ అధికారం దక్కకూడదనే కుట్రతో, అభివృద్ధికి అడ్డుతగులుతూ మహిళా వ్యతిరేక వైఖరిని ఈ పార్టీలు అవలంబించాయి. మనం ఎందుకు ఆలోచించాలి అవకాశాల నిరాకరణ: మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అంటే కోట్లాది మంది సోదరీమణుల రాజకీయ భవిష్యత్తును అడ్డుకోవడమే. ద్విపాక్షిక ధోరణి: బయటకు మహిళా సంక్షేమం అని చెబుతూనే, పార్లమెంటులో బిల్లుకు వ్యతిరేకత చూపడం ఈ పార్టీల ద్వంద్వ నీతికి నిదర్శనం.అభ్యున్నతికి ఆటంకం: మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుంటే సహించలేని పార్టీలు మనకు అవసరమా కావున, మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను మహిళా లోకమంతా ఏకతాటిపైకి వచ్చి బహిష్కరించాలని, మహిళా పక్షపాతి అయిన బీజేపీకి మద్దతు తెలపాలని కోరుతున్నాను.నారీ శక్తి వర్ధిల్లాలి! భారతీయ జనతా పార్టీ జిందాబాద్! వనంపల్లి శ్రవణ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి.

# నాదర్ గుల్ రైతులతో కేఎల్ఆర్ భేటీ

**సీఎం రేవంత్ దృష్టిలో ఉంది: కేఎల్ఆర్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ....ప్రభుత్వ భూములను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా కాపాడుకుంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో కలిసి కాసువాగు భూముల రైతులు కేఎల్ఆర్ ను కలిశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... నాడు ఇందిరమ్మ హయాంలో పేదలకు ఇచ్చిన భూములను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు పరం కానివ్వ బోమని హామీ ఇచ్చారు.613 సర్వేనంబర్ లో 370 ఎకరాలకు పైగా నాదర్ గుల్ లో సాగులో దశాబ్దాలుగా ఉన్నారు.గత పాలకులు ప్రైవేటు కంపెనీలతో కుమ్మక్కై ప్రభుత్వ భూముల్లో పాగా వేశారని కిచ్చెన్నగారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ భూముల విషయం తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందని తెలిపారు. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కేఎల్ఆర్ హామీపై రైతన్నలు, కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# సమతౌల్య ఆహారం, వ్యాయామం ద్వారా షుగర్ నియంత్రించవచ్చు

**– వేసవిలో షుగర్ పేషెంట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**– ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చీకటి భారవి**



వైరా, నేటి శుభోదయ ::: ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంచుకోవచ్చునని ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి అన్నారు. బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వర రావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని ఆదివారం 130వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. బోడేపూడి వైద్య శిబిరంలో ప్రతి నెల సుమారు 700 మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఆదివారం వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. మే నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పేషెంట్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా రెండు నెలలకు ఒకేసారి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ షుగర్ పేషెంట్లు ప్రధానంగా తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, ప్రతి రోజు 30 నుంచి 45 నిమిషాలు వాకింగ్ చేయాలని, ఒత్తిడి లేని జీవితం గడపాలని తెలిపారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బీపి, షుగర్ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని, వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగవద్దని, చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం వాలంటీర్లు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, మాదినేని రజిని, మోదుగు నాగరాణి, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, పూనాటి సూరయ్య, మందడపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 20 నుంచి వరంగల్ లో జయచందర్ ఆల్ స్టార్స్ ట్రోఫీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆల్ స్టార్స్ సమ్మర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ మొదటి షెడ్యూల్ కు ఆరు జిల్లాలకు చెందిన క్రీడా కారులు పాల్గొనున్నారు. ఈ టోర్నమెంట్ కు కాకతీయ కింగ్స్, మెదక్ మాస్టర్స్, రంగారెడ్డి రేంజర్స్, ఆదిలాబాద్ ఆరోస్, పాలమూరు ఫైటర్స్, ఖమ్మం లయన్స్ ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఈ మ్యాచ్ లు వరంగల్ నందు జరగనున్నాయి. ఖమ్మం లయన్స్ కు ఖమ్మం,సూర్యపేట భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల క్రికెట్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఖమ్మం లయన్స్ తరఫున ఖమ్మం నుంచి ఇమ్రాన్ షేక్( కెప్టెన్), ఎం పవన్, సూర్య కెసిపి, కరుణాకర్, వరప్రసాద్, సాల్మన్, సూర్యాపేట నుంచి శివచరణ్ ,ప్రవీణ్, మణికంఠ, మహబూబాద్ నుంచి గణేష్, జంషీద్,భద్రాద్రి కొత్తగూడెం నుంచి ఆర్యన్, రిత్విక్, జీవన్, హ్రిషికేశ్, ఉజ్వల్ గణేష్, కోచ్ జి. వీరేష్ గౌడ్,అసిస్టెంట్ కోచ్ సుధాకర్ ,మేనేజర్ జాకీర్ పాల్గొననున్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, జనరల్ సెక్రెటరీ జి వీరేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ నరాల నరేష్, జాయింట్ సెక్రెటరీ వి.డి.ఐ రాజీవ్ రాజ్, కోశాధికారి వీర్ల రవి, సీనియర్ క్రికెటర్లు ఖమ్మం లయన్స్ క్రికెట్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఖమ్మం లయన్స్ క్రీడాకారులకు యువం తరఫునుంచి డ్రెస్ లు స్పాన్సర్ చేశారు.

## కౌలు రైతులకు విజ్ఞప్తి : నల్లమల వెంకటేశ్వరరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో మొక్క జొన్న పండించిన కౌలు రైతులు తమ పంట ను తక్కువ ధరకు, ప్రవేటు వ్యాపారులకు అమ్మి నష్టపోకుండా మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని రైతు సంఘం జాతీయ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు . వ్యవసాయ శాఖ జారీ చేసిన కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పై పట్టాదారు సంతకం చేయించుకొని దీనితో పాటుగా, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, పట్టాదారు ఆధార్ జిరాక్స్, కౌలు రైతు ఆధార్ జిరాక్స్ , కౌలు రైతు బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు తీసుకొని రైతు వేదికలు కు వెళ్లి ఏఈఓ ల తో ఆన్ లైన్ చేయించుకోవాలని తెలిపారు. తేమశాతం 14 శాతం కు మించకుండా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన రూ 2400 లు క్వింటాళ్ల కు కౌలు రైతులు అమ్ముకోవాలని అగ్రి- హార్టికల్చర్ సొసైటీ సలహాదారులు నల్లమల వెంకటేశ్వర రావు తెలిపారు.

# ఘనంగా పువ్వాడ పుట్టినరోజు వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం 42వ డివిజన్ లో డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన నాయకులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అని అన్నారు. ఖమ్మం నగరాన్ని ప్రగతి పథంలో నడిపారని అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లి గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పువ్వాడ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు ఎండీ ముజాహిద్, ఆరెంపుల వీరభద్రం, ఎండీ.షబీర్ , సోహైల్, గురుమూర్తి, కె శేఖర్, కల్యాణి, శైలజ, కె నరేష్, పి యాదగిరి, తాజముల్లా, జి వెంకన్న ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా అడ్వకేట్ సొసైటీ ఎన్నికల్లో పోటీ చేయనున్న సీనియర్ న్యాయవాది ఎస్.కె మల్సూర్



ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ పదవికి పోటీ చేయుచున్న సీనియర్ న్యాయవాది ఎస్కే మల్సూర్ గత సంవత్సరం 2025 జిల్లా బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ గా తన వంతు బాధ్యతలను నిర్వర్తించి ఇప్పుడు జరగబోయే న్యాయవాదుల సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ గా పోటీ చేయనున్న ఎస్కే మల్సూర్ ఎప్పుడు న్యాయవాదుల సంక్షేమం న్యాయవాదుల యొక్క మంచి చెడులను ఎంతో స్నేహపూర్వకంగా అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఎంతో బాధ్యతతో నిబద్ధత పనిచేసేటువంటి అంకిత భావం కలిగిన వ్యక్తిగా అందరి మన్ననలు పొందారు. ఈ నెల 29వ తారీఖున జరగబోయే ఖమ్మం న్యాయవాదుల సొసైటీ డైరెక్టర్ గా తనకు మద్దతు తెలిపి విజయాన్ని చేకూర్చాలని న్యాయవాదులందరిని పేరు పేరు న మద్దతు తెలిపి తనను ఆశీర్వాదంతో మిత్రుల ప్రేమాభిమానాలతో అడ్వకేట్స్ సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ పదవి కి ఘన విజయాన్ని అందించాలని అభ్యర్థించారు.బాధ్యతతో ,సేవాభావంతో పనిచేస్తాననిఒక అవకాశం ఇస్తే ఎప్పుడూ మీకు అందుబాటులో ఉండే వ్యక్తిగా ఇంతకుముందే నిరూపించుకున్నాను మరలా నిరూపించుకుంటాను. అడ్వకేట్స్ అందరి సహకారంతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను తెలిపారు. కావున మీ అమూల్యమైన ఓటుతో అఖండ విజయాన్ని అందిస్తారని కోరుకుంటూన్న ఎస్కే మల్సూర్.

# రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి పక్కాఇల్లు: కేఎల్ఆర్

**రావిర్యాలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో కిచ్చెన్న**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ పేదవాడికి పక్కా ఇళ్లు నిర్మిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో కేఎల్ఆర్ పాల్గొన్నారు.లబ్ధిదారులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రతీ పేదవాడికి పక్కా ఇళ్లు కట్టించి ఇంటిల్లిపాదికి కడుపునిండా సన్నబియ్యంతో భోజనం పెట్టాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. జిహెచ్ఎంసితో శరవేగంగా అభివృద్ధి: కేఎల్ఆర్ మహేశ్వరం నియోజకవర్గాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేయటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని కిచ్చెన్న తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, అంతర్జాతీయ స్థాయి వసతులు, సంస్థలు వస్తాయని లక్ష్మారెడ్డి చెప్పారు. ఒక్క రావిర్యాల గ్రామానికే 70 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని... గతంలోనూ పక్కా గృహాలు, స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్థానిక నాయకులు కేఎల్ఆర్ దృష్టికి తెచ్చారు.రావిర్యాల చుట్టపక్కల అనేక సంస్థలు రావటం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్ లో స్కిల్ యూనివర్శిటీ ద్వారా మరింత మంది యువతీయువకులకు ఉద్యోగాలు ఇస్తామని కిచ్చెన్న భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రావిర్యాల గ్రామస్థులు, ఇందిరమ్మ లబ్ధిదారులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణ కంకణధారి-ఈ గాత్రాచారి

**– ఒకవైపు అర్చకునిగా మరోవైపు గాయకునిగా**

**– ముడుంబై లక్ష్మీనారాయణ విలక్షణ శైలి**

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: తండ్రి ఆధ్యాత్మిక చింతన,వేద పారాయణం పఠించే తీరును బాల్యంలోనే గమనించి ప్రభావితుడైన తనయుడు ఏ విధంగా పద్ధతిగా నిబద్ధతతో ఎదుగుతాడో ఊహించవచ్చు.సరిగమలతో గోరుముద్దలు తినిపిస్తూ లాలి పాటలతో ఆ తనయుడిని పెంచిన మాతృమూర్తి ప్రభావం ఎంతగా వుంటుందో వివరించి చెప్పాల్సిన అవసరంలేదు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి అనుంగు అనుచరుడై ఆయన సహచర్యంలో పునీతుడవుతోన్న తండ్రి ముడుంబై రంగాచార్యులు ఆధ్యాత్మిక రంగంలో చేస్తోన్న సేవా కార్యకలాపాలను చూస్తూ బాల్యంలోనే ఆకళింపు చేసుకున్నారు లక్ష్మీనారాయణ చార్యులు. శ్రీ మహావిష్ణువు ఆయన శ్రీమతి లక్ష్మీదేవిని కలుపుకున్న రూపమే లక్ష్మీనారాయణ అని అంటారు. లక్ష్య సిద్ధికి అధిదేవత లక్ష్మి కాగా సమస్త జీవులకు ఆధారభూతుడు నారాయణుడంటారు. విద్యను బోధిస్తూ ఆచరణలో ఆదర్శంగా నిలిచే గురువు చార్యులు. ఇంతటి విస్తృత అర్థం గల ముడుంబై లక్ష్మీనారాయణ చార్యులు నిజంగా సార్థక నామధేయులే. తండ్రి ప్రసాదించిన ఆధ్యాత్మిక భావనను అందిపుచ్చుకొని 10 వ తరగతి పూర్తవ్వగానే దేవాలయంలో అర్చక వృత్తిని చేపట్టారు.క్రమంగా వేదాలను అవపోసన పట్టించుకున్న లక్ష్మీనారాయణ జ్యోతిష్య విద్యను సమగ్రంగా అభ్యసించారు. మహబూబాబాద్ లోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకునిగా లక్ష్మీనారాయణ వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఈయన 'గుణనిధి' అనే పేరుతో కూడా ప్రాచుర్యం పొందారు.ఈ క్రమంలో ఆయన చేస్తున్న నిరుపమాన సేవలను గుర్తించిన హైదరాబాద్ లోని విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ 2023 లో జ్యోతిష రత్న బిరుదుతో పాటు స్వర్ణ కంకణ ధారణ చేయడం జరిగింది.

# ప్రవృత్తిగా సంగీతంలో ముందడుగు




వృత్తిగా స్వీకరించిన అర్చకత్వానికి ఏ మాత్రం ఆటంకం కలగకుండా వీలు కుదిరిన సందర్భాలలో ప్రవృత్తిగా గాత్రచారి(పాటల సంచారి)యై తన పరిధిని పెంచుకున్నారు.మాతృమూర్తి నప్పిన బిరార్టీ ఆధ్వర్యంలో సంగీతంపై పట్టు సాధించిన తర్వాత నేర్చుకున్న విద్యకు సార్ధకత చేకూర్చాలన్న లక్ష్యంతో 2002 లో మహబూబాబాద్ పట్టణంలో సుస్వర మ్యూజిక్ యూనిట్ ను లక్ష్మీనారాయణ నెలకొల్పారు.నిర్వాహకునిగా పలువురికి సంగీతంలో సుశిక్షణనందిస్తున్నారు. 2004 లో స్వీయ రచనా స్వరకల్పనలతో సాయి చరణం నమ్మితినయ్య అయ్యప్ప జైజై వీరభద్రం అనే అల్బమ్స్ ను రూపొందించారు. అదే విధంగా ఎన్నో భజన కార్యక్రమాల్లో పాల్గొన్న నేపథ్యం వుంది.ఇదిలావుండగా సంవత్సరంన్నర క్రితం ఖమ్మంకు చెందిన సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ నిర్వహించిన స్వరవల్లరి ద్వారా గాయకునిగా తొలిసారిగా ఖమ్మం ప్రేక్షకులకు లక్ష్మీనారాయణ పరిచయమయ్యారు. ఇక ఆపై వెనక్కి తిరిగి చూడకుండా ఖమ్మం వేదికగా పలు సాంస్కృతిక సంస్థలు నిర్వహించే సంగీత కార్యక్రమాలలో పాల్గొంటూ తన పరిధిని విస్తృతపర్చుకున్నారు. సినీ నేపథ్యగాయకుడు కెజె జేసుదాసు ఆలపించిన సినీ గీతాలు,భావస్ఫోరక పాటలను జనరంజకంగా ఆలపిస్తూ ప్రేక్షకులమదిలో విలక్షణ గాయకునిగా ముద్రవేసుకున్నారు. ఆయన ఆహార్యంలో హూందాతనం,వేదికపై క్రమశిక్షణ పాటించడం,పాటలను కర్ణపేయంగా పాడడం ఆయనలోని సుగుణాలుగా ప్రేక్షకులు పేర్కొనడం గమనార్హం. ఒక వైపు ఆధ్యాత్మిక గురువుగా వున్న మీరు మరోవైపు సినిమా పాటలు పాడడం ద్వారా ఎపుడైనా మానసిక సంఘర్షణకు గురయ్యారా అని లక్ష్మీనారాయణను అడగగా తన మానసిక ఆనందంకోసం తనలోని కళను పదిమందికి పంచి తృప్తి చెందాలన్న ఉద్దేశ్యంతోనే వృత్తి ధర్మానికి భంగం వాటిల్లకుండా వీలుకుదినపుడు మాత్రమే పలు ప్రాంతాలలో జరిగే సంగీత కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు లక్ష్మీనారాయణ వివరించారు.

## ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

**– ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం లో**

**జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**



ఖమ్మం , నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి,కార్మికులపై పనిభారాలు పెంచి,ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల ను పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు,కేంద్ర,రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని,2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ,2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు.సమ్మె డిమాండ్లను పరిష్కరించి,ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు.ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు,వ్యాపారులు,విద్యార్థులు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు,వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మె లోకి నెట్టి వేయ బడ్డామన్నారు. వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని,సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని,విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు




సంఘీభావ సందేశం ప్రకటించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్,ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక జూబ్లీ క్లబ్ దగ్గర జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో తీసుకువచ్చి పేద ప్రజలకు ఖమ్మం నగర ప్రజలకు ఇలాంటి




సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ క్లబ్ సెక్రటరీ మోత్కూరు నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్స్ వేములపల్లి శ్రీకాంత్, కోట్ల ప్రభాకర్, ఏపూరి రామచంద్రరావు, జూబ్లీ క్లబ్ ఆఫీసర్స్ సిబ్బంది, కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు
## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**నస్తూరుపల్లిలో సీఎం సభను విజయవంతం చేయాలి**

**ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న**



మంథని, ఏప్రిల్ -19, నేటిశుభోదయ : రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకన్న కొనియాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద తరుగు పేరుతో జరిగిన దోపిడీకి ఈ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పెట్టుబడి సహాయం, రైతు బీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సోమవారం కాటారం మండలం నస్తూరి పల్లిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంథని నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు, మహిళ నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ లు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండీ అంకుస్, రేగల్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి భనయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య, రైతులు శీలం సత్య నారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి, బొడ్డు రాధా, బందెల శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క నూతన రాజకీయ ప్రస్థానం
## దిగ్విజయం కావాలని ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు

**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంకి చెందిన కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ ఆడబిడ్డ కవితక్క ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజల ఆశీస్సులతో ప్రజాదరణ పొందాలని కోరుతూ, శ్రీశైలానికి ఉత్తర ద్వారంగా భాసించే ప్రసిద్ధ శైవక్షేత్రం నాగర్‌కర్నూల్ జిల్లా నలమల్ల పర్వతశ్రేణులలో ని ఉమా మహేశ్వరంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారిని దర్శించుకుని, కవితక్క చేపట్టబోయే ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో నవ శకానికి నాంది పలకాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ: "తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని విశ్వవ్యాప్తం చేసిన కవితక్క ఇప్పుడు ప్రజల పక్షాన పోరాడేందుకు రాజకీయాల్లోకి రావడం హర్షించదగ్గ పరిణామం. అమె అడుగులు ప్రజల కోసం అమే ఆరాటం ప్రజాసేవ కోసం అమే ఆశయం రాష్ట్ర అభివృద్ధి కొసం అని వారు అన్నారు ఈనెల 25న మేడ్చల్ లోని శ్రీ అద్వయ కన్వెన్షన్ (మునీరాబాద్) వేదికగా జరగబోయే పార్టీ ప్రకటన ఒక చారిత్రక ఘట్టం కాబోతోంది. ఈ నూతన పార్టీకి ప్రజల మద్దతు మెండుగా ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే



ధ్యేయంగా ఈ పార్టీ ముందుకు సాగాలని వారు ఉమామహేశ్వరుని వేడుకున్నాము." తెలంగాణ భవిష్యత్తు కోసం కవితక్క వేయబోయే ఈ ముందడుగును స్వాగతిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు ఈ మహాత్కార్యంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి



: జిల్లా కలెక్టర్ అంకిత్.:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, (నేటి శుభోదయ),నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, (నేటి శుభోదయ),జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు మరియు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు.భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ




రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా మరియు ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు.రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## కేసీఆర్,కేటీఆర్ ని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఎర్రవల్లి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన జన్మదినం సందర్భంగా ఆదివారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కేసీఆర్ ,కేటీఆర్ ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ వారికి ధన్యవాదములు తెలిపారు. తనతో పాటు తనయుడు నయన్ రాజ్ పాల్గొన్నారు.

## 'సర్వజ్ఞ'లో ఘనంగా 'లిటిల్ స్టార్స్' గ్రాడ్యుయేషన్ డే



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వీడీవోస్ కాలనీనందు గల సర్వజ్ఞ స్కూల్‌లో ఆదివారం 'ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల ఈ కార్యక్రమానికి వేదికై కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి పి. సంధ్యరాణి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరితో పాటు సర్వజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పి. సంధ్యరాణి మాట్లాడుతూ అమెరికా, ఇండియా విద్యా విధానాల మధ్య తేడాలను వివరించారు. విద్యార్థులు స్వయం ప్రతిపత్తితో ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. బేసిక్ ఎడ్యుకేషన్ అనేది ఒక చక్కని విలువలు తెలిపేది ఈ స్థాయినుంచే పిల్లల భవిష్యత్తు అనేది ఆదారపడి ఉంటుందని చక్కగా తెలిపారు. 'సర్వజ్ఞ' విద్యాసంస్థలు విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులచే మొదలయి నేడు కాలేజీ స్థాయివరకు ఎదగడం ఖమ్మం పట్టణంలో ఎంతో గర్వకారణం అని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిరంతరం గమనించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కృషి చేయాలని సందేశమిచ్చారు. చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ చదువే అతిపెద్ద ఆస్తి అని, చిన్న వయస్సు నుండే సరైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలిపారు. సర్వజ్ఞ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, ఉత్తమమైన విద్యను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.డైరెక్టర్ ఆర్. వి. నీలిమ ప్రసంగిస్తూ విద్యార్థుల ఎదుగుదలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, ఇతర ప్రదర్శనలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. చివరగా ఈ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బందికి సర్వజ్ఞ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా వాసిరెడ్డి సాంబశివరావు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, (నేటి శుభోదయ ),కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరు ఆ కుటుంబం, ఆ ఇంటి నుండి రెండు తరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు. అందుకు మరొక అడుగు ముందుకు వేస్తూ మూడో తరం నాయకుడు వాసిరెడ్డి సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడానికి ముందుకు వచ్చాడు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన జిల్లా కమిటీలో సాంబశివరావు నీ జిల్లా కార్యదర్శిగా ప్రకటించింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీకి పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపాడు. వాసిరెడ్డి నియమకం పట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వాసిరెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు....



## ప్రధాన డ్రైనేజీ పూడిక పనులు ప్రారంభం

**- ప్రజలు సహకారం అందించాలి**

**- వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణ**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యకు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యను ఆదివారం ఆ సమస్య పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,వార్డు కౌన్సిలర్లు కట్టా కృష్ణార్జునరావు స్వరూప రాణి,మాదినేని సునీత ప్రసాద్, మున్సిపల్ శానిటేషన్ అధికారి వీరన్న తో కలిసి ఠాగూర్ విద్యాలయం సమీపంలోని ప్రధాన డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ వైరాలో ప్రధానమైన డ్రైనేజీ ఇది,ఈ డ్రైనేజీకి మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,5,6,9,12,13,14, వార్డులలో నీరు ప్రధానంగా ఈ డ్రైనేజీ నుంచే వెళ్లి సోమవారం నల్లచెరువు వద్ద ఉన్న వాగులో కలవడం జరుగుతూ ఉంది ,గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన డ్రైనేజీ ఆక్రమణకు గురి కావడంతో పాటు పూర్తిగా పిచ్చి మొక్కలతో నీరు పోవడానికి అనుకూలంగా లేకుండా ఉన్నదని ,ఈ సమస్యను పరిష్కరించాలని ఒక దృఢ సంకల్పంతో కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు మేజర్ డ్రైనేజి పూడిక తీసి ,ఆక్రముల నుంచి కాపాడి వర్షాలు కురిసినప్పుడు వైరాలోని వర్షపు 12 ,6 వార్డులలో నీరు ప్రవహించకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ఒక ఆలోచనతో ప్రధాన డ్రైనేజీ లో పూడికతీత పనులను ప్రారంభించడం జరిగింది, ప్రజలు కూడా ఈ పనులకు సహకరించి మునిసిపాలిటీలో ప్రధాన డ్రైనేజీ వల్ల ప్రజలకు వర్షాలు వచ్చినప్పుడు వరద ప్రభావం తలగకుండా ఉండాలని ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. త్వరలోనే ఈ డ్రైనేజి ను పూర్తిస్థాయిలో వాడకలోకి తీసుకురావడం జరుగుతుంది ,అదేవిధంగా వరసిద్ధి వినాయకుడి గుడి వద్ద నుండి ఠాగూర్ విద్యాలయం వద్ద వరకు ఉన్న మేజర్ డ్రైనేజీ ని కూడా పూర్తిస్థాయిలో వాడకలోకు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని దుర్గాప్రసాద్, లగడపాటి ప్రభాకర్ రావు, మున్సిపల్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి మై వాయిస్ సంఘం సహకారంతో
## ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం
## కోసం 250 దరఖాస్తులను స్వీకరణ



మేడ్చల్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో మీ సమస్య మాబిపరిష్కారం కార్యక్రమంను మేడ్చల్ నియోజకవర్గం శామీర్పేట్ డివిజన్ బొమ్మరాశిపేట్ లో నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ ప్రజల సమస్యల పై వినతులు తిసుకొని ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కోసం 250 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు.

సమస్యలు వికలాంగులు,వృద్ధుల పెన్షన్ సమస్యలు,రోడ్లు డ్రైనేజీల సమస్యలు,వీధి లైట్స్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకంను మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి ఉచితంగా అందిస్తున్న మహిళా శక్తి మై వాయిస్ సంఘం అన్నారు.

ఈ కార్యక్రమంలో రమేష్ అంబటి మహిళా శక్తి ట్రెజరర్,బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ కె.సత్యనారాయణ,ఆంజనేయులు ముదిరాజ్, విరనగారి బాలేష్,ఆర్.మురళీ, గ్రామ పెద్దలు శ్రీకాంత్,దయాకర్ రెడ్డి,శాదుల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ తుమ్మల యుగంధర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదల ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో 46,47 లో డివిజన్లకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ ని కోల్పోయిన చిరు వ్యాపారులకు నూతనంగా రూ 2 కోట్లతో నిర్మించిన 66 నూతన షాప్స్ కు సంబంధించిన పత్రాలను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో వ్యాపారులకు డాక్టర్ తుమ్మల యుగంధర్, ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా అందించడం జరిగింది. వ్యాపారం చేసుకుని రోజు జీవనం సాగించే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపారు. దీంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన మాట ప్రకారం అతి కొద్దికాలంలోనే చేసి చూపించారని చిరు వ్యాపారులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో ఖమ్మం నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, దానిలో భాగంగానే కేబుల్ బ్రిడ్జి నిర్మాణం,వరదలు నుండి ప్రజలను కాపాడం కోసం మున్నేరు రిటైలింగ్ వాల్ నిర్మాణం, ఖిల్లా రూప్ వే,ఖమ్మం నూతన వ్యవసాయ మార్కెట్ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఖమ్మం నగరాన్ని నెం వన్ సిటీగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నేతృత్వంలో అన్ని విధాలుగా ఖమ్మం అభివృద్ధి చెందుతున్నది అని అభిప్రాయపడ్డారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎంతో మంది మమల్ని భయ భ్రాంతులకు గురి చేసి,ఇది సాధ్యం కాదన్నారు. కానీ యుగంధర్ మా విషయంలో చాలా చొరవ తీసుకొని వేగంవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాళం సతీష్, మహమ్మద్ అశ్రీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# "చిన్నారుల ఆరోగ్య రక్షణలో ముందంజ"

**- జడ్జి శివ నాయక్ కట్టుదిట్టమైన చర్యలు...**

**- శిశు మందిరం పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి...**

**- వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యానికి ఇక బ్రేక్...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19,( నేటి శుభోదయ),చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాచలం వారు "శిశు మందిరం "పరిసరాల్లో పెరుగుతున్న అస్వచ్ఛతపై మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ , భద్రాచలం జడ్జి శివ నాయక్ స్పందించారు. శిశు మందిరం సమీపంలో ఉన్న పండ్ల దుకాణాల వద్ద పేరుకుపోతున్న వ్యర్థాలు చిన్నపిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్నాయని గుర్తించి, స్వయం గా పరిస్థితిని సమీక్షించారు. చిన్నారులు శ్వాసించే గాలిలోనే దుర్వాసన కలగడం, వ్యాధులు వ్యాపించే అవకాశాలు పెరగడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత దుకాణ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పండ్ల వ్యర్థాలను రోజువారీగా తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గట్టిగా హెచ్చరించారు."చిన్నారుల ఆరోగ్యం కంటే ముఖ్యం మరేదీ లేదు. బాధ్యతారాహిత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు," అని జడ్జి శివ నాయక్ స్పష్టం చేశారు. సూచనలు పాటించని యజమానులపై గ్రామ పంచాయతీ సహకారంతో నిరంతర తనిఖీలు నిర్వహించి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజం లో పరిశుభ్రత, ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంలో జడ్జి శివ నాయక్ పాత్ర ప్రశంసనీయం. చిన్నారుల సంక్షేమం కోసం ఆయన చూపుతున్న నిబద్ధత స్థానిక ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ కూడా ముందుండగలదని ఆయన చర్యలు మరోసారి చాటి చెబుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా శిశు మందిరం పరిసరాల్లో శుభ్రత పెరగడంతో పాటు, వ్యాపార వర్గాల్లో బాధ్యతా భావం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఆదర్శ హాస్పిటల్ ఉచిత యోగా తరగతులు సహజ ప్రసవానికి ప్రోత్సాహం




వికారాబాద్ 19ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదర్శ హాస్పిటల్ ఒక అభినందనీయమైన సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం అనేక ఆసుపత్రుల్లో సిజేరియన్ శస్త్రచికిత్సలు పెరుగుతున్న పరిస్థితుల్లో, గర్భిణీలు సహజ ప్రసవం వైపు మొగ్గు చూపేలా ప్రోత్సహించడానికి ఉచిత యోగా తరగతులను ప్రారంభించడం విశేషంగా నిలిచింది. గర్భధారణ కాలంలో శారీరక మరియు మానసిక ఆరోగ్యం సమతుల్యంగా ఉండడం ఎంతో అవసరం అనే అవగాహనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తోంది. సాధారణంగా ఆసుపత్రి సేవలు ఖర్చుతో కూడుకున్నవిగా భావించే పరిస్థితుల్లో కూడా, సేవా దృక్పథంతో గర్భిణీలకు ఉచితంగా యోగా శిక్షణ అందించడం ద్వారా ఆదర్శ హాస్పిటల్ ప్రత్యేకతను చాటుతోంది. ఈ యోగా తరగతుల ద్వారా గర్భిణీలు శరీర దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ప్రసవంపై ఉన్న భయాలను తగ్గించుకుని మానసిక ధైర్యాన్ని పొందగలుగుతున్నారు. సరైన శ్వాసాభ్యాసాలు, సులభ వ్యాయామాలు, ప్రసవానికి సిద్ధం చేసే యోగా పద్ధతులు ఈ శిక్షణలో భాగంగా బోధించబడుతున్నాయి. ఈ కార్యక్రమం గర్భిణీ స్త్రీలకు మాత్రమే కాకుండా సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి కూడా దోహదపడుతోంది. ఇలాంటి మంచి అవకాశాన్ని ప్రతి గర్భిణీ మహిళ వినియోగించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరుతోంది. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆదర్శ హాస్పిటల్ ప్రయత్నాలు మరింత విస్తరించాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన ప్రాంతాలకు వైద్య సేవల్లో నూతన దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు

**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్య పీజీ కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19,( నేటి శుభోదయ),రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేయడానికి తీసుకున్న కీలక నిర్ణయంగా, రాష్ట్రంలో తొలిసారిగా స్టాండ్ అలోన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సులు ఏరియా ఆసుపత్రుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, కింగ్ కోటి, పటాన్‌చెరు ఆసుపత్రులతో పాటు గిరిజన ప్రాంతాల్లోని ఎంతో కీలకమైన భద్రాచలం ఏరియా ఆసుపత్రి కూడా ఎంపిక కావడం విశేషం.భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాలలో ప్రతి విభాగానికి 04 చొప్పున పీజీ సీట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించబడింది.ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఈరోజు డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు ని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డి ఎం ఈ) కార్యాలయానికి పిలిపించి, సంబంధిత ఆసుపత్రికి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి చేశారు . నేడు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) రిజిస్ట్రేషన్ కు సంబంధించిన చర్యలు పూర్తిచేయబడగా, దరఖాస్తును సోమవారం సమర్పించనున్నారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తూ, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పీజీ కోర్సులు ప్రారంభించేందుకు విశేష కృషి చేస్తున్నదని,ఇది భద్రాచలం పరిసర గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు



మరియు వైద్య విద్యలో ఒక పెద్ద ముందడుగుగా నిలుస్తుంది అని స్పెషలిస్ట్ వైద్యులు , అత్యాధునిక వైద్య సదుపాయాలు, పరికరాలు, నూతన సేవల లభ్యత పెరగడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి అని డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు తెలిపారు .

# ఏడాది తర్వాత బహిరంగ సభకు కేసీఆర్

**- టార్గెట్ రేవంత్ రెడ్డి మోడీ**




ఎర్రవల్లి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పొలిటికల్ హీట్ పెరిగింది. ఒకే రోజు అధికార, ప్రతిపక్ష నేతల పర్యటనలు ఆసక్తిగా మారాయి. సోమవారం జగిత్యాలలో బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కాబోతుండగా అదే రోజు సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుండటం సంచలనం రేపుతోంది. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఒకే రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటనలు ఉండటంతో రాష్ట్రంలో మరోసారి మైండ్ గేమ్ మొదలైందా అనే చర్చ తెరపైకి వస్తోంది.

**- ఏడాది తర్వాత పబ్లిక్ లోకి**

కాంగ్రెస్ మాజీ నేత జీవన్ రెడ్డి కారెక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తోంది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత గులాబీ బాస్ కేసీఆర్ పబ్లిక్ లోకి రావడం లేదు. దాదాపు ఏడాది తర్వాత ఆయన బహిరంగ సభకు రాబోతున్నారు. గతేడాది ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగిన పార్టీ సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి హాజరైన కేసీఆర్ ఆ తర్వాత పబ్లిక్ మీటింగ్‌లకు ఎక్కడా హాజరు కాలేదు. అత్యంత ముఖ్యమైన కార్యక్రమాలు మినహా మిగతా అన్ని వ్యవహారాలు ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచే కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఏడాది తర్వాత జగిత్యాల సభకు కేసీఆర్ వస్తుండటం స్టేట్ పాలిటిక్స్ లో ఆసక్తిగా మారింది.

**- రేవంత్ రెడ్డి మోడీ**

సుదీర్ఘ విరామం తర్వాత పబ్లిక్ మీటింగ్‌కు హాజరు కాబోతున్న కేసీఆర్. ఈ సభ ద్వారా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయబోతున్నారు. అయితే ఇన్నాళ్లు పార్టీపై అధికార పక్షం తీవ్ర స్థాయిలో దాడి చేసినా మౌనంగా ఉన్న కేసీఆర్ జగిత్యాల సభ ద్వారా తన ప్రత్యర్థులకు ఎలాంటి కౌంటర్ ఇవ్వబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది. అసలు సోమవారం సభలో ఆయన టార్గెట్ చేయబోయేది సీఎం రేవంత్ రెడ్డినా? లేక ప్రధాని మోడీనా అనేది సస్పెన్స్ గా మారింది. ఇవేవి కాకుండా తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పరిణామాల దృష్ట్యా చంద్రబాబుపై విమర్శలు ఎక్కుపెడతారా అనేది వేచి చూడాలి.

**కేసీఆర్ వైఫల్యాలే టార్గెట్ గా రేవంత్ రెడ్డి స్కెచ్**

ఇక కేసీఆర్ సభ రోజే సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళ్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. మేడిగడ్డ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో చూపించడంతో పాటు అక్కడికక్కడే బీఆర్ఎస్‌కు, కేసీఆర్ కు కౌంటర్ ఇవ్వాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా తెలుస్తోంది. ఇటీవలే కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం మేడిగడ్డను పరిశీలించబోతున్నారు. కాళేశ్వరం విషయంలో ఈసారి సీఎం డోస్ ఎలా ఉండబోతోంది అనేది ఆసక్తిగా మారింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

**- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు**

**- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




ములుగు, నేటి శుభోదయ ::: నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు.వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు.

పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**- అట్టహాసంగా దారేడు, పడమటి తండా, కామంచికల్ శాఖ మహాసభలు**




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీయేనని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కామాంచికల్, దారెడు, పడమటి తండా గ్రామాల్లో జరిగిన సీపీఐ శాఖ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఇతర రాజకీయ పార్టీలకు ప్రజా సమస్యలపై పోరాడే తత్వం లేదని విమర్శించారు. పేదల కష్టాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం గళమెత్తే ఏకైక శక్తి ఎర్రజెండానేనని స్పష్టం చేశారు.ప్రజల హక్కుల సాధన, సంక్షేమం కోసం సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆయా శాఖల నూతన కమిటీలను అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కామంచికల్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ పాషా, సహాయ కార్యదర్శిగా వెంకటకృష్ణ, పడమటి తండా సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా శంకర్, సహాయ కార్యదర్శి గారి నరేష్ , దారేడు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా మీరా , సహాయ కార్యదర్శిగా సుమన్ ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, అజ్మీరా రామ్మూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రమేష్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్,, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 లక్షలకు పైగా యాదవులు ఉన్నారని, గత సాధారణ ఎన్నికల్లో గణనీయమైన స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగిందని, జనాభా ప్రాతిపదికన జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య లతో కలిసి పిసిసి అధ్యక్షుని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవుల సమస్యలను గత ప్రభుత్వం విస్మరించడాన్ని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా యాదవులు కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని, దానిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు సహకరించారని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ అధికారిక కార్యక్రమం చేపట్టినా దానిని యాదవులు విజయవంతం చేస్తున్నారని,బీసీ కులాలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ యాదవులకు ఎలాంటి పదవులు కల్పించకపోవడం దురదృష్టకరమని, యాదవుల ఐక్యత వల్ల గత ప్రభుత్వం గుడ్డిలో మెల్ల లాగా జిల్లా డిసిసిబి చైర్మన్ పదవి ఇచ్చిందని, తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గొర్రెల సంఘాల సభ్యులకు రెండు లక్షల రూపాయలు రుణం సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని, గీత వృత్తిదారులకు మత్స్యకారులకు లాగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియాప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల యూనియన్లకు ఎన్నికలు నిర్వహించాలని, కోకాపేటలో యాదవులకు కేటాయించిన భవనాన్ని వెంటనే అప్పగించాలని, పిసిసి అధ్యక్షుల ను కోరడం జరిగిందని, దీనిపై వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈ విషయాలన్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆరెం.రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్, ధనియాకుల వీరన్న యాదవ్, ఏపూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్దది అని, దాదాపు 37 లక్షల జనాభా ఉందని, 11 శాతం ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలు ఐదు మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీ లేరని, నామినేటెడ్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇకపై ప్రభుత్వం ఇచ్చే ఏ నియమకాలవైనా మాదిగలకు 11 శాతం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నామినేటెడ్ పోస్టులలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్ గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

**మధిర మా మాదిగల ఆత్మ గౌరవం**

**: టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్**

మధిర మా మాదిగల ఆత్మగౌరవమని టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణన చేయించి ఆ నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఉందని, ఖమ్మం జిల్లాలో 2 లక్షలకు పైగా అతిపెద్ద కులంగా ఉందని అన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01 శాతం, సత్తుపల్లిలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. జిల్లాలో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మధిరలో అత్యధిక మాదిగలు 60 వేల వరకు ఉన్నారని, అటువంటి చోట కూడా మాదిగ గాని, కనీసం మాల గాని లేరని, ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. దీనిపై పార్టీ పెద్దలు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవమని, ఈసారి కచ్చితంగా మధిరను సాధించి తీరుతామన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను మాదిగలకే సాధించి తీరుతామన్నారు. జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారని, అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమని అన్నారు. మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రికి, టిపిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50 శాతం పైగా ఉన్నారని, వారికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు, ఖమ్మం లోక్‌సభ సీటును కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, కనకం మైసయ్య, కోటపుర్తి భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్, జిల్లా విజయకుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు...

# చెరువు బఫర్ జోన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**ఎగువ ప్రాంతములో వేల సంఖ్య లో బహుళ అంతస్తుల నిర్మాణాలు**

**సమర్థవంతంగా డ్రైనేజి వ్యవస్థ లేక స్థానిక కాలనీ వాసుల అవస్థలు**

**రోడ్డు పైన సివరేజ్ పైపుల కుప్పలు ఏర్పాటు చేసిన అవుట్‌లెట్ వ్యవస్థ మాయం**

**వర్షాల సమయం లో గోల్ఫ్ కాలనీ వాసుల కష్టాల కడలి లో మునిగి పోయే ప్రమాదం**

**వర్షం పడితే గోల్ఫ్ కాలనీ చెరువులా తలపిస్తుంది**

**భయభ్రాంతుల్లో గోల్ఫ్ కాలనీ, హరిప్రియ కాలనీ వాసులు**



మల్కాజిగిరి, యాప్రల్ డివిజన్, ఏప్రిల్ 19: అధికారుల ముందు చూపు వైఫల్యం, దీనికి తోడు చెరువుల కబ్జా, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ, చెరువుల బఫర్ జోన్ ల ఆక్రమణ, విచ్చలవిడిగా చెరువు బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు వెలసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ఓ కాలనీ వర్షాకాలం వచ్చిందంటే కాలనీ మొత్తం మురుగునీరు



వర్షపు నిరు తో విలవిలలాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తమ సమస్యను పరిష్కరించండి అంటూ పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని గల్ఫ్ కాలనీవాసి ఎస్ శ్రీనివాసరావు, కాలనీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, యాప్రల్ డివిజన్, నాగిరెడ్డి చెరువు సమీపంలోని గోల్ఫ్ కాలనీలో ప్రాథమిక సదుపాయాల లోపం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలనీ మధ్యలో ఎక్కడికక్కడ పడేసిన భారీ సివరేజ్ పైపులు రహదారులను మూసేసి రాకపోకలను అడ్డుకుంటుండగా, గతంలో ఏర్పాటు చేసిన వర్షపు నీటి అవుట్‌లెట్ మార్గం కనిపించకుండా పోవడంతో వర్షాకాలం ముందే కాలనీ వాసులకు ముంపు భయం పట్టుకుంది. హైడ్రా ద్వారా చెరువుకు కలిపిన అవుట్‌లెట్ మార్గం ప్రస్తుతం లేకపోవడంతో వర్షాలు పడితే కాలనీలో నీరు నిలిచిపోవడం ఖాయం అంటున్నారు. మరోవైపు, ప్రధాన సివరేజ్ లైన్‌కు అనుసంధానం చేయాల్సిన పైపులను కాలనీలో వదిలేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు ఆడుకునే ప్రదేశాల్లోనే పైపులు ఉండటం వల్ల ప్రమాదం పొంచి ఉందని పేర్కొంటున్నారు. హరిప్రియ ఎన్ క్లేవ్ లో విచ్చలవిడిగా బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు నాగిరెడ్డి చెరువు బఫర్ జోన్ అనుకోని అనుకుని ఉన్న హరిప్రియ ఎన్ క్లవే లో గత కొంత కాలంగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు యాదేచ్చగా కొనసాగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరేతినట్లు వ్యవరస్తున్నారు. అదేవిధంగా ఏవో ప్రాంతంలో వివిధ బ్రాండ్ కార్పొరేట్ వ్యాపార సంస్థను భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలతో వేలాది అపార్ట్మెంట్లు ఇక్కడ వెలిశాయి. ప్రధానంగా నాగిరెడ్డి చెరువు భవన్లో ఉండడం పట్ల ఆ అపార్ట్మెంట్ల డ్రైనేజీ వ్యవస్థ మొత్తం చెరువు కు అనుసంధానం చేసే ప్రక్రియలో అధికారులు ఉన్నారు. ప్రధానంగా భారీ భూగర్భ డ్రైనేజీ నిర్మాణాన్ని ఏర్పాటు చేయాల్సిన అధికార యంత్రాంగం ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడంతో గత మూడు సంవత్సరాలుగా గల్ఫ్ కాలనీవాసులు వర్షాలు వల్ల తమ కాలనీ వర్షపు నీరు మురుగు నీటిలో మునిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని , దీనితో తమ విచిత్ర రోగాల బారిన పడుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తి, వ్యాధుల ముప్పు పెరిగే అవకాశముందని చెబుతున్నారు. తక్షణమే సివరేజ్ పైపులను ప్రధాన లైన్‌కు అనుసంధానం చేసి, రహదారులపై ఉన్న అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. కాలనీ అభివృద్ధి పట్ల మల్కాజిగిరి జోనల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలని గోల్ఫ్ కాలనీ వాసులు కోరుతున్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడివైపు చూస్తున్న వైరా నియోజకవర్గ ప్రజలు

**– అందరికంటే బెటర్ రాములు నాయక్**

**– అందరినీ కలుపుకొని పోయే నేతే రాములన్నే కావాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాములు నాయక్ అంటేనే మంచి మనసున్న వ్యక్తి అని నియోజకవర్గంలోని ప్రజల అభిప్రాయం స్పష్టంగా వ్యక్తం అవుతోంది. నాయకులతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలందించినా వ్యక్తి మాజీ తాజా ఎమ్మెల్యే రాములు నాయక్. వైరా నియోజకవర్గ ప్రజలకు ఇండిపెండెంట్ గా గెలిచి చరిత్ర సృష్టించిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక రాములు నాయక్ కే సాధ్యమైంది. అతి తక్కువ రోజుల్లోనే ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచిన వ్యక్తి కూడా ఇతనేని చెప్పుకోవచ్చు. రాములు నాయక్ అంటే ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయే మృదువైన స్వభావం ఉన్న వ్యక్తి రాములు నాయక్ అని పేరు ఉంది. అన్నా అంటే నేనున్నానంటూ పలకరిస్తూ ముందుకు నడిచిన సేవలందించిన వ్యక్తి కూడా నాయక్ అనే చెప్పగా తప్పదు. గతంలో ఇప్పుడు ఎమ్మెల్యేగా చేస్తున్న వారందరి కంటే మంచి చేయకపోయినా చెడు మాత్రం ఎవ్వరికి హాని కూడా చేయలేదని నియోజకవర్గ ప్రజల్లో చర్చ నడుస్తుంది. పార్టీల అతీతంగా అందరినీ కలుపుకొని వెళ్లిన రాములు నాయక్ ఇప్పుడు నియోజకవర్గంలో మరోసారి విస్తృతంగా పర్యటించి పార్టీ గుర్తుపై గెలవాలని తన అనుచరులు నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఇప్పటికే గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున రాములు నాయక్ కోసం ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రాజకీయ నేతలు రాములు నాయక్ వైపు చూస్తున్నారని గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఇటు అధికార పార్టీ,ప్రతిపక్ష పార్టీ, జాతీయ పార్టీ రాములు నాయక్ వైపు చూస్తుందని రాష్ట్ర స్థాయిలో చర్చ జరుగుతుంది. ఏదేమైనా వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో రాములు నాయక్ వైపు ఓటర్లు చూస్తున్నారని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు బహిరంగంగా చెబుతున్నారు. రాములు నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వ్యక్తిగతంగా అందర్నీ కలుస్తూ నియోజక వ్యాప్తంగా ప్రజల్లో తిరుగుతున్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు సన్మానం

**సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ : అమరవాది లక్ష్మీనారాయణ**



గజ్వేల్, 19 ఏప్రిల్ 2026 : సిద్దిపేట జిల్లా : గజ్వేల్ లో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఆర్యవైశ్య మహాసభ ఉంటుందని, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ అని అన్నారు, అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం డైరెక్టర్,ఆర్యవైశ్య మహాసభ మండల అద్యక్షులు జగ్గాయగారి శేఖర్, పట్టణ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్, గోలి సంతోష్, మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి గజ్వేల్ వచ్చిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, నవీన్ కుమార్, కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కొమరవెల్లి శంకరయ్య, ఉప్పల కృష్ణమూర్తి, ఉమేష్, కైలాస ప్రశాంత్, కాశీనాథ్, నేతి సంతోష్ , ప్రసాద్, నితీష్, సంతోష్, ఆర్యవైశ్య నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాడ వాడల మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండలం బాధ్యతండా గ్రామంలో ఆదివారం మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు వీరు నాయక్, సర్పంచ్ పెంట్యా నాయక్, నునవత్ రవి, నునవత్ కమిషన్ మర్చంట్ దశ్రు తదితరులు పాల్గొని పార్టీ జెండా ఎగరవేసి, పువ్వాడ అజయ్ కుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం

**: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




నేరెడ్ మెట్, ఏప్రిల్ 19: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఆశా వర్కర్లు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తగిన వేతనాలు లేకపోవడం, పారితోషికాలపైనే ఆధారపడి పనిచేయాల్సి వస్తోందని తెలిపారు. పలు మార్లు ధర్నాలు నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇళ్లు లేక కిరాయి ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు.

ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విధుల నిర్వహణకు అవసరమైన మొబైల్ ఫోన్లు అందించాలని విజ్ఞప్తి చేశారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అంశాలను ప్రభుత్వానికి తెలియజేసి సానుకూల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి చలివేంద్రాలు అండగా

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




నేరెడ్ మెట్, ఏప్రిల్ 19:మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో తీవ్రంగా పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పాదాచారులు, కార్మికులు, సామాన్య ప్రజలు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేలా ఈ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, సఫిల్గూడ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం ఎదుట, వినాయక్‌నగర్ చైనా బజార్ వద్ద చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ చలివేంద్రాల ద్వారా ప్రయాణికులకు తాగునీటి సదుపాయం అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.చలివేంద్రాల ఏర్పాటులో సహకరించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్దం పరుశురాం రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ భవనానికి భూమి కేటాయింపు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఘన సన్మానం




మల్కాజ్గిరి, ఏప్రిల్ 19:మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని ఆనంద్‌బాగ్ బృందావన్ గార్డెన్‌లో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం, కృతజ్ఞతాభినందన సభ ఘనంగా నిర్వహించారు. నేరేడ్మెట్‌లో బ్రాహ్మణ భవన నిర్మాణానికి ఒక ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని బ్రాహ్మణ సంఘాలు ఏకమై సన్మానించాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బ్రాహ్మణులకు భూమి కేటాయించే అవకాశం రావడం ఆనందంగా ఉందని, ఇది సమాజానికి చేయగలిగిన చిన్న సేవగా భావిస్తున్నానన్నారు. బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమ్మేళనం ద్వారా బ్రాహ్మణ సమాజం ఏకతాటిపైకి వచ్చి అభివృద్ధి దిశగా కలిసికట్టుగా ముందుకు సాగాలని సంకల్పం వ్యక్తమైంది.ఈ కార్యక్రమం లో ఐవైఆర్ కృష్ణారావు (ఐఏఎస్, రిటైర్డ్), రుద్రవీణ బాలసుబ్రమణ్యం, నంద ప్రసాద్, శైలజ, గిరిజ, సూర్యకుమారి, సుధా, భాస్కరరావు, రాజకుమార్, రమణాచారి, కిరణ్‌కుమార్, మాధవరావు, సుబ్రహ్మణ్యం, మల్లాది చంద్రమౌళి, సుధాకర్ శర్మ, ప్రభాకర్ రావు, రాంబాబు, శేషాద్రి,అలాగే బ్రాహ్మణ సంఘాల నాయకులు, టీం ఆచార్య సభ్యులు, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, సంపత్ యాదవ్, హేమంత్ పటేల్, వంశీ, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## లైబ్రరీ, నాలెడ్జ్ సెంటర్‌లో స్కిల్స్ రిక్వైర్డ్ ఫర్ జాబ్స్ అండ్ ప్లేస్‌మెంట్స్‘ అనే అంశంపై అవగాహన సదస్సు

**ఉద్యోగ సాధనకు నైపుణ్యాలే కీలకం: నిపుణుల వెల్లడి**



గజ్వేల్, 19 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ : స్థానిక= లైబ్రరీ, నాలెడ్జ్ సెంటర్‌లో ఆదివారం రోజున ‘స్కిల్స్ రిక్వైర్డ్ ఫర్ జాబ్స్ అండ్ ప్లేస్‌మెంట్స్‘ అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా గణిత శాస్త్ర అధ్యాపకురాలు, మాజీ ప్లేస్‌మెంట్ హెడ్ జె. రాగసుధ (మీూ౩, దీ.జు౨, వీదీూ) మరియు జె. శివ సాయినాథ్ హాజరై అభ్యర్థులకు మార్గనిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎలా మెరుగుపరుచుకోవాలో వివరించారు. ప్రైవేట్ మరియు కార్పొరేట్ రంగాల్లో ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, ప్లేస్‌మెంట్స్ పొందే మెళకువలను నేర్పించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సరైన ప్రణాళికతో ఎలా ముందుకు వెళ్లాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న +వీ= గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ శ్రీ వంటేరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాల సాధన అసాధ్యమేమీ కాదని, యువత పట్టుదలతో శ్రమించాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ గజ్వేల్‌లో ్= లైబ్రరీ మరియు నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయడం తమలాంటి నిరుద్యోగులకు వరం లాంటిదని, ఇక్కడి వనరులు తమ ప్రిపరేషన్‌కు ఎంతో ఉపయోగపడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## తనికెళ్ళ పంచాయతీ కి ఫ్రిజ్ బహుకరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామపంచాయతీ కార్యాలయానికి బ్లూ స్టార్ కూల్ వాటర్ ఫ్రిజ్ ను ఆదివారం అందజేశారు. తనికెళ్ళ గ్రామపంచాయతీ కార్యాలయంలో దాత గోపాల్ రావు ఇచ్చిన కూల్ ఫ్రిజ్ ను తనికెళ్ల గ్రామం పంచాయతీ సర్పంచ్ గడల కళావతి, గ్రామ కార్యదర్శి రవి, ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు, వార్డు సభ్యులు యాస జ్యోతి, లేడిపోయిన సైదులు, బెదవాడ వీరభద్రం, షేక్ రంజాన్, కొణిజర్ల మండల సిపిఐ కార్యదర్శి గడల భాస్కరరావు, తనికెళ్ళ సిపిఐ కార్యదర్శి ఎస్ఐ వెంకటేశ్వరావు, కొత్తపెల్లి నాగార్జున, పంచాయతీ పంచాయతీ మల్టీ వర్కర్స్ పంతులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని గురించి గడల భాస్కర్ మాట్లాడుతూ మన ప్రతి ఆఫీసులో ప్రజల కోసం ఇలాంటి ఎండాకాలం దృష్ట్యా ఇలాంటి చల్లని వాటర్ ఇచ్చే సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. దాత గోపాలరావు మాట్లాడుతూ మంచిని మాత్రమే గ్రహిస్తారు అని తెలిపారు. కార్యదర్శి రవి కి మన పంచేది ఆఫీస్ కి ప్రతిరోజు 100 మంది దాకా ప్రజల వస్తూ పోతుంటారు కాబట్టి వారికి ఇది కల్పించడం వలన మాకు మంచి పేరు మన ఆఫీస్ కి మంచి పేరు వస్తుందని చెప్పడం జరిగింది. గ్రామ సర్పంచ్ కళావతి మాట్లాడుతూ గోపాలరావు కి అభినందనలు తెలపడం జరిగింది.



# ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు తొలగించాలి

**– జెవివి విద్యా సదస్సులో వక్తల డిమాండ్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా తొలగించాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసదస్సు డిమాండ్ చేసింది. ఖమ్మంలోని డిపిఆర్‌సి భవన్‌లో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విద్యాసదస్సులో ఎన్ఈపి-2020- ఉన్నత విద్య-తీరుతెన్నులు అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం, ఎన్‌సిఎఫ్ -2023-పాఠ్యాంశాల్లో మార్పులు అంశంపై విశ్రాంత ఆచార్యులు కోయ కోటేశ్వరరావు, తెలంగాణ పాఠశాల విద్య-సవాళ్లు అనే అంశంపై సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎడమ శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. విశ్వవిద్యాలయాలే స్వయంగా నిధులు సమకూర్చుకుని నడపడం వల్ల వాటిలో కేవలం ధనిక విద్యార్థులు మాత్రమే అభ్యసించగలుగుతారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. అలాగే గ్రేడింగ్ సిస్టం ద్వారా డిగ్రీని నాలుగేళ్లు చదువాల్సిన అవసరం ఉండదదని, దీని వల్ల డిగ్రీ చదివే వారి సంఖ్య తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌సిఈఆర్‌టి పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, పిరియాడిక్ టేబుల్, జెనటిక్స్ వంటి బేసిక్ సైన్స్ పాఠాలు తీసివేయడం, చరిత్రలో మధ్య యుగాల నాటి ముస్లిం చరిత్రను పూర్తిగా తొలగించడం, అశాస్త్రీయమైన అంశాలను, రుజువు కాని అంశాలను చేర్చడం వంటి మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ దేశంలో 34 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం లేదని అన్నారు. వాళ్లను అక్షరాస్యులుగా చేయాలంటే 1990లో ప్రజల భాగస్వామ్యంతో అక్షరాస్యతా ఉద్యమాన్ని నడిపినట్లుగా




ఇప్పుడూ నిర్వహించాలన్నారు. ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ పిల్లల మనోవికోసాన్ని పెంచేలా ఉండాలే తప్ప చదువు అనే అంశాన్ని ఆ స్థాయిలో ఉంచువద్దని సూచించారు. ఇంటర్ స్థాయిలో పోటీ తత్వం వల్ల స్పర్ధలు పెరిగి ఒకరినొకరిపై ద్వేష భావం పెరిగే అవకాశాలుంటాయని, ప్రేమతత్వం లేకుండా పోతుందని అన్నారు.

### - విద్యాసదస్సు ప్రతిపాదనలు

విద్యాసదస్సులో ప్రతిపాదనలు చేశారు. బాల్య దశ నుండి ఉన్నత విద్య వరకు అందరికీ ఉచిత-నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలి. విద్యలో ప్రవేయివేటీకరణ-వ్యాపారీకరణ నిలిపివేయాలి. జిడిపిలో కనీసం 6 శాతం నిధులు కేటాయించాలి. కేంద్రీకరణను ప్రోత్సహించే ఎన్ఈపి-2020 రద్దు చేసి రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలి. ఎన్‌సిఈఆర్‌టి పాఠ్య పుస్తకాలను స్వతంత్ర్యంగా ఉన్న విద్యావేత్తల ద్వారా తిరిగి రాయించాలి. ఉపాధ్యాయుల నియామకాలను పెంచడం, ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు భారం తగ్గించాలి. సమాజ ఆధారిత అక్షరాస్యతా కార్యక్రమాలను చేపట్టాలి. ఉన్నత విద్య-పరిశోధనల నిధుల నియంత్రణ వ్యవస్థ మార్చి రాష్ట్రాలకు ఎక్కువ పాత్ర ఇవ్వడం, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక సమాఖ్య సూత్రాలపై ఆధారపడిన ప్రజానుకూల విద్యావిధానం ప్రవేశపెట్టాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సదస్సు ప్రతిపాదించింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా సమన్వయ కర్తగా వ్యవహించిన సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు శివన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎల్‌వి రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణశ్రీ, జెవివి గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను తలపిస్తోన్న అన్న క్యాంటీన్ల సేవలు

**- లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమం**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా అన్న క్యాంటీన్ల కు రూ.76 లక్షల విరాళం ఇచ్చిన భువనేశ్వరి**



అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు అన్నం పెట్టే అమ్మను తలపిస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్ల సేవలు ఎంతో మన్నన పొందాయని, లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం దీన్ని నిర్వహించడం గొప్ప విషయం అని భువనేశ్వరి అభిప్రాయ పడ్డారు. రూ.5లకే పరిశుభ్ర వాతావరణంలో ప్రభుత్వం గౌరవంగా పేదలకు భోజనం అందిస్తోందని అమె అన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయంలో చెక్ ను అన్న క్యాంటీన్ సీఈవోకు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం అయిన ఏప్రిల్ 20న రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో పూర్తి ఉచితంగా భోజనం అందించాలని భువనేశ్వరి కోరారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు కడపు నింపే అన్న క్యాంటీన్లకు విరాళం ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భువనేశ్వరి అన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతారణంలో అన్న క్యాంటీన్లలో పౌష్టికాహారం అందించడం గొప్ప విషయం అని ఆమె అభిప్రాయ పడ్డారు. రోజువారీ కూలీలు, పేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ది పొందుతున్నారని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్లకు ఆర్థికంగా చేయూతనిచ్చి స్ఫూర్తి నింపేందుకు అంతా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే సంతృప్తి ఏముంటుదని వ్యాఖ్యానించిన భువనేశ్వరి. తాను పలు సందర్భాల్లో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కలిగిన సంతృప్తిని, ప్రజల స్పందనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా 12 ఏళ్లుగా ప్రతీ ఏటా తిరుమలలో అన్న ప్రసాదానికి రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్థావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి. అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఈ ఏడాది మీ పుట్టిన రోజుకు మేమిచ్చే బహుమానం అంటూ వ్యాఖ్యానించారు. తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి రూ.76 లక్షల విరాళం ఇచ్చిన తన సతీమణి భువనేశ్వరిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ “రాష్ట్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఒక గొప్ప కార్యక్రమంగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. తిరుమలలో భక్తుల సహకారంతో 4 దశాబ్దాలుగా అన్నదానం జరుగుతోంది. అలాగే ప్రముఖ దేవాలయాల్లోనూ అన్నదానం నిర్వహిస్తున్నాం. పేదలకు రూ.5 లకే కడుపునింపే అన్న క్యాంటీన్ సేవలను మరింత విస్తరించాలి. నాణ్యతను పాటించడంతో పాటు, పవిత్రంగా, గౌరవంగా, పరిశుభ్రంగా ఆహారం అందించే ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలి. పుట్టిన రోజు, పెళ్లి రోజు సహా తమకు నచ్చిన రోజు భోజనాలకు అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలి. ఇదొక స్ఫూర్తి దాయకమైన కార్యక్రమంగా మారి బ్రాండ్ ను సృష్టించాలి‘ అని చంద్రబాబు అన్నారు.

## నారాయణఖేడ్ లో నేడు శ్రీ దత్తాత్రేయ ఆలయం లో 20.వ భగవద్గీత పారాయణం

**శివుని ఉగ్రరూపమైన కాలభైరవుడిని కీర్తిస్తూ, అజ్ఞానం, భయం, దుఃఖాన్ని పోగొట్టే శక్తిని ప్రసాదిస్తుంది.**



నారాయణఖేడ్ ఏప్రిల్ 19 :నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీ లో సోమవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ దత్తాత్రేయ స్వామి కి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం శ్రీ దత్తాత్రేయ ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతినిత్యం భగవద్గీత పారాయణం కూడా జరుగుతుంది.ఈసారి భగవద్గీత 20.వ సారి పారాయణం జరుగుతుంది. ప్రతి సోమవారం కాలభైరవ అష్టకం ఏడు శ్లోకాలలో శివుని ఉగ్రరూపమైన కాలభైరవుడిని కీర్తిస్తూ, అజ్ఞానం, భయం మరియు దుఃఖాన్ని పోగొట్టే శక్తిని ప్రసాదిస్తుంది. మరియు ప్రతి మంగళవారం,శనివారం హనుమాన్ చాలీసా పఠించడం హృదయాన్ని కదిలించి, భక్తి జ్వాలలను రగిలిస్తుంది. మీరు కేవలం హనుమాన్ చాలీసా పఠించినా కూడా, అది అత్యంత భక్తి భావాలను రేకెత్తిస్తుంది. హనుమాన్ చాలీసాలోని పద్యం పద్యంగా సాగుతున్న కొద్దీ, హనుమంతుని అనేక గుణాలు వివరించబడతాయి. హనుమంతుడు తమకు అపారమైన పుణ్యాన్ని, అనంతమైన అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడని నమ్మే భక్తులు ఈ భక్తి గీతాన్ని (ప్రార్థనను) పాడుతారు మరియు పఠిస్తారు.ప్రతి మంగళవారం శనివారం రోజూ హనుమాన్ చాలీసా పఠించే వారికి అనారోగ్యం, శత్రువులు మరియు కష్టాల నుండి దైవిక రక్షణ లభిస్తుందని నమ్ముతారు. హనుమంతుడిని “జీవన దేవుడు“గా భావిస్తారు, ఆయన ఆరాధన జీవశక్తిని పెంచుతుంది. పెరిగిన జీవశక్తి మనలోని భయం, అపనమ్మకం మరియు సందేహాలను తొలగించి, ఏదైనా చేయగల శక్తిని ఇస్తుంది. హనుమాన్ చాలీసా రాత్రి 7:00 గంటలకు నిర్వహించినట్లు శ్రీ దత్తాత్రేయ ఆలయ కమిటీ అధ్యక్షులు: మహాశెట్టి శివ్ లింగ్ పాటిల్, ముత్యపు హనుమాన్లు, మహాశెట్టి కాశీనాథ్ పాటిల్ పేర్కొన్నారు. భగవద్గీత పారాయణం చదవడానికి మరియు వినటానికి నారాయణఖేడ్ పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల మహేష్ కుమార్, పెండ్కర్ దీపక్, దారం కృష్ణమూర్తి,దత్తు సౌకారి, కిషన్ రావు, వెంకట్ రావు,బాబురావు లక్ష్మయ్య సార్ అశోక్, కృష్ణ సెట్,వడ్ల జ్ఞానేశ్వర్ లు తదితర భక్తులు మాతృమూర్తులు చిన్నపిల్లలు ఇందులో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.

## ఇంటర్‌లో మెరిసిన ప్రతిభ గ్రామంలో ఘన సన్మానం

**విద్యా విజయంతో వెలుగొందిన యువతకు అభినందనలు**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బి.స కవితా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. రాఘపురం సుజాత, సుభాన్ రెడ్డి దంపతుల కుమార్తె వరలక్ష్మి 465 మార్కులు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. అలాగే గుత్తి పద్మ, పాండు దంపతుల కుమార్తె శ్రీవాణి 463 మార్కులు సాధించి ప్రతిభ చాటింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా చదువులో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఖమ్మం కు చెందిన కె. రవికుమార్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఒక్కొక్కరికీ రూ.5000 నగదు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు పోగుల నరేష్ పోగుల నర్సింలు,కందెన సంతోష, ప్రేమలత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం శాశ్వత అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**- మహాద్భుతంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి**



ములుగు, నేటి శుభోదయ ::: మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం హరిత హోటల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన ఆర్చ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడా చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించి, ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి సంబంధిత అధికారులకు సూచించారు.






-- మీడియా సమావేశం స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మీడియా సమావేశలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే మంత్రి సీతక్క ప్రభుత్వం తరుపున ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు. ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం మండలంలోని నార్లపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహంను ప్రారంభించారు.

## ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్య సేవలు

**అందరికీ అందుబాటులో ఖమ్మం కేజీహెచ్ ఆసుపత్రి సేవలు**

**-ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్, తుంబురు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు**

**- భారీ సంఖ్యలో పాల్గొన్న వైద్యులు, పలు రాజకీయ పార్టీల నేతలు నగర ప్రముఖులు**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్యశాల ఆదివారం ప్రారంభమైంది. జీవనశైలి మార్పుల వల్ల వస్తున్న అనేక రకాల గ్యాస్ట్రిక్ సమస్యలకు ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పించడంతోపాటు అధునాతన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని, దాన్లో భాగంగా ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి తుంబూరు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించడం చాలా సాహసోపేతం అన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ, డైరెక్టర్ అడ్మిన్ అరుణ గోగిరెడ్డి, డైరెక్టర్ మార్కెటింగ్ స్వాతి రెడ్డి పరుపాటి లను పలువురు వైద్య ప్రముఖులు, రాజకీయ వ్యాపార వాణిజ్య ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తమ వంతు ఆధునిక వైద్యశాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన కేజీహెచ్ వైద్య బృందాన్ని అభినందించారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల అవసరం ఖమ్మం నగరానికి మరింతగా ఉందని అన్నారు. కేజీహెచ్ ప్రారంభంతో కొంతవరకు ఈ లోటు భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. మరో ముఖ్య అతిథి తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అనేకమంది గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతూ సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ కు సమీపంలో గత 50 ఏళ్లుగా అనేకమంది వైద్యులు సేవలందించిన భవనంలో నూతనంగా కేజీహెచ్ ఆసుపత్రిని ప్రారంభించడం వల్ల మరింతమంది ప్రజలకు గ్యాస్ట్రిక్ వైద్యం సమీపంలోకి వచ్చినట్లు అయిందన్నారు.

### - అభినందనల వెల్లువ

కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జివి) డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, డాక్టర్ విష్ణుప్రియ లను పలువురు రాజకీయ వ్యాపార వాణిజ్య వైద్య సామాజిక ప్రముఖులు కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, నగరంలోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ శ్రీరామ్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మందడపు సుజాత రెడ్డి, కార్యదర్శి నున్న రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సంతోష్, ఈసీ సభ్యులు కోట వెంకటరెడ్డి, స్నేహ డయాగ్నస్టిక్స్ అధినేత గొట్టిముక్కల నర్సిరెడ్డి, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శేషు ప్రసాద్, ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిద శ్రీనివాసరావు, నగరంలోని ప్రముఖ వ్యాపార సంస్థ తెలంగాణ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్నర్ మోటమర్రి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర నాయకులు గౌని హనుమంతరావులు పాల్గొన్నారు.

### ప్రముఖ వైద్యుల అభినందనల వెల్లువ

**కేజీహెచ్ ఆసుపత్రి** ప్రారంభోత్సవం సందర్భంగా నగరంలోని పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గుర్నాధరావు, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ప్రముఖ ఆర్తో సర్జన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, పలమనాలజిస్ట్ డాక్టర్ గోపగాని సురేందర్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ పెద్దిరెడ్డి సుదీంధర్ రెడ్డి, పీడియాట్రిషన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఎస్ పాపారావులతో పాటు ఇంకా పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు.

### పలువురు రాజకీయ ప్రముఖుల అభినందనలు

కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేషన్ అధ్యక్షులు దీపక్ చౌదరి, కార్యదర్శి వద్దెబోయిన శ్రీనివాసరావులతో పాటు సేవా భారతి నుంచి నారాయణరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు గెల్లా సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుంచి అశోక్, జర్నలిస్టు సంఘాల నుంచి నాయకులు ఆకుతోట ఆదినారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంకా పలు రంగాల ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.



## బుల్కాపూర్ నాలా,పాందెన్వాగు వర్షపు నీరు,మురుగు నీటి పారుదల కట్టడ పనులను పరిశీలించిన మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 19(నేటి శుభోదయ):మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆదివారం పంచవటి కాలనీ సమీపంలో బుల్కాపూర్ నాలా,పాందెన్వాగు లపై జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగినది.వర్షపు నీటికి,మురుగు నీటి పారుదల కొరకు టెండర్ పిలిచి నప్పటికీ ప్రస్తుతం పనులు మాత్రం కేవలం మురుగు నీటిపారుదల కొరకు రెండు వైపులా (ఓపెన్ డ్రైన్)రిటైనింగ్ వాల్ పనులు జరుగు తున్నట్టు గమనించడం జరిగినది.నిజ నిర్ధారణకు జరుగుతున్న పని బాక్స్ డ్రైన్ రూపంలో గానీ లేదా టెండర్ లో నిర్దేశించి నట్టు బహుళ ప్రయోజనం కలిగే విధంగా ఉంటే అటు నిర్వాసితులకు ఇటు వరద నివారణకు ఉపయోగకరంగా ఉండేది.కానీ అందుకు విరుద్ధంగా బహుళ ప్రయోజనాల కొరకు నిర్దేశించిన టెండరు కేవలం మురుగునీటి పారుదల కొరకే పనులు చేపట్టడం కొంత మేర అనుమానాలకు తావిస్తున్నది.మణికొండ జాగీర్ సర్వే నంబర్ 65లో ఉన్న1 ఎకరం 30 గుంటల ప్రభుత్వ భూమి మొదట సమగ్ర మార్కెట్ కోసం కేటాయించబడి నప్పటికీ,ప్రస్తుతం కాంట్రాక్టర్ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారు.

ప్రజా ప్రయోజనాల కొరకు ఉపయోగించ వలసిన ఈ ప్రభుత్వ స్థలం అంశంపై ఆర్.టీ.ఐ దాఖలు చేసినప్పటికీ ఇప్పటివరకు సమాధానం లేదు.ఇకపోతే సమగ్ర మార్కెట్ కోసం కేటాయించిన స్థలం ప్రక్కనే పర్యావరణ సూచనలకు వ్యతిరేకంగా నివాస ప్రాంతం,పార్క్ సమీపంలో రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఏర్పరచడం వలన శబ్దం, ధూళి,కాలుష్యాశీ వలన పిల్లల, వయోజనుల ఆరోగ్యం దెబ్బతింటున్నది.ప్రతిరోజూ వందలాది మంది వాకర్లు వినియోగించే వాకింగ్ ట్రాక్‌పై ఇప్పుడు రెడీ మిక్స్ ప్లాంట్ కు సంబంధించిన వాహనాల రాక పోకలతో ఎక్కడ చూసినా కంకర చెల్లా చెదురుగా ఉండటం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.ఇట్టి పరిస్థితులను నివారించేందుకు వెంటనే రెడీ మిక్స్ ప్లాంట్ ను ఇండ్ల మధ్యనుండి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు.ప్రతిపాదిత ఎస్.టీ.పీ ఎత్తైన ప్రదేశంలో ఉన్న కారణంగా డ్రైన్ ఛానల్ స్థాయి (గ్రౌండ్ లెవెల్)నిరుపయోగ కరంగా కనిపిస్తోంది. దీనిపై అధికారులు తక్షణమే దృష్టి సారించి ప్రజా ప్రయోజనకర విధానాలను అమలుపరచాలిని కోరడమైనది.ప్రస్తుతం నాలా వెంట ఉన్న ఇళ్లన్నీ తమ మురుగు నీటిని నాలాలోకే విడుదల చేస్తున్నారు.అయితే ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం తర్వాత ఈ డ్రైన్ అవుట్ లెట్ల పరిస్థితి ఏమవుతుందో స్పష్టత లేదు.ముఖ్యంగా పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10లో వరద రూపంలో వచ్చే వర్షపు నీటిని ఏ రకంగా అరికడతారో అర్థం కాని విషయం.క్లిష్టమైన పనిని అనుభవ రాహిత్యం గల ఎస్ వికె కన్స్ట్రక్షన్ వారికి 80శాతం నిష్పత్తిలో, సాంకేతిక అనుభవం కలిగిన సుధాకర ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 20శాతం నిష్పత్తిలో జాయింట్ వెంచర్‌కు కింద అప్పగించడం పలు అనుమానాలకు తావిస్తోంది.అనుభవరాహిత్యం కలవారికి రూ.90 కోట్ల విలువైన పనిని ఏ ప్రతిపాదికన అప్పజెప్పారో సంబంధిత అధికారులు ప్రజలకు తెలియ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై సంబంధిత అధికారులకు ప్రమోషన్ లు కట్ట బెట్టారని ఆరోపణలు ఉన్నాయని అందుకే టెండర్ విషయములో అవకతవకల నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ అవసరం ఎంతైనా ఉన్నదని తెలియ పరుస్తూ,పనులు జరిగే స్థలములో వివరాలు తెలిపే బోర్డులను కూడా ఎక్కడా ఏర్పాటు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారు.అందువల్ల పై అంశాలన్నింటిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని,ప్రజల ప్రయోజనాలను కాపాడాలని మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,భాను చందర్,బొడ్డు శ్రీధర్,సుమనళిని,రాజేంద్ర ప్రసాద్, రమణ మూర్తి,నూకల మంజు,దేవి ప్రియ,యాలల కిరణ్,ఆరిఫ్ మొహమ్మద్ తది తరులు డిమాండ్ చేస్తోన్నారు.





# బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైంది

**పంది కడుపులో జన్మించిన ఏనుగు పిల్ల**

**నాగర్ కర్నూల్ జిల్లాలో వింత సంఘటన**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ ఏప్రిల్ 19 :భవిష్యత్తులో జరగబోయే ఇంత ఘటనలు ముందుగానే తన కాలజ్ఞానం ద్వారా ప్రపంచానికి కాలజ్ఞానం రూపంలో చాటి చెప్పిన శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం నిజమైంది నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో పంది కడుపులో ఏనుగు పిల్ల జన్మించింది. అదే గ్రామానికి చెందిన పందుల వ్యాపారి కూరాకుల వెంకటయ్య అనే వ్యక్తి మొత్తం ఏడు పందుల లో రెండు పందులు చనిపోగా ఒక పంది కడుపులో ఏనుగు పిల్ల ఆకారంలో అచ్చం ఏనుగు జన్మించింది. ఈ ఘటన తెలుసుకున్న ఆ గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందులో వ్యాపారి వెంకటయ్య ఇంటికి బారులు తీరి పంది కడుపులో జన్మించిన ఏనుగు పిల్లను చూసి ఆశ్చర్యానికి గురవుతూ పూర్వం శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం అక్షరాల నిజమైందని ప్రజలు ప్రగాఢ నమ్మకాన్ని విశ్వాసాన్ని పొందారు. ఇప్పటికే ప్రపంచంలో భవిష్యత్తులో జరగబోయే విషయాలను ముందుగానే తన కాలజ్ఞానం ద్వారా చెప్పిన అనేక వింత ఘటనలు నిజం అయ్యాయి. అందులో ఈ సంఘటన కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు.



## కొత్తూరులో మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రూ.70 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**పిఎన్జి సౌకర్యంతో ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ప్రారంభం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 19: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలలో అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు కొత్తూరు మున్సిపాలిటీ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ.50 లక్షలతో వింటేజ్ వెంచర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు,అలాగే హెచ్ఎండిఏ నిధులు రూ.20 లక్షలతో ఎస్టి కమ్యూనిటీ హాల్ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ సోమ్లా నాయక్,కోస్గి శ్రీనివాస్, జయమ్మ జనార్ధన్ చారి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మాజీ సర్పంచ్ జగన్,మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు గౌడ్,రాజు,గోవిందు నాయక్,తుప్పర రమేష్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు సిటీకేబుల్ వెంకటేష్,రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, చిల్కామారి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంజి నాయక్, పెంటయ్య యాదవ్,శివ,తీగపూర్ ఆంజనేయులు,నరసింహ గౌడ్, కొండారెడ్డి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలతో ఆర్థిక ప్రగతి సాధ్యమౌతుంది

**ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం**

**అధ్యక్ష కార్యదర్శులు ఆర్.కమలేష్ కుమార్ ఎం శేఖర్.**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 19(నేటి శుభోదయ):పొదుపు ఆర్థిక ప్రగతికి మెట్టు లాంటిదని శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆర్ కమలేష్ కుమార్,ఎన్ శేఖర్ లు అన్నారు.ప్రశాంతి కాలనీ ఆదివారం పొదుపు సంఘం 17వ మహాసభను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఉదయం 11 గంటలకు సంఘం సభ్యుల సమక్షంలో "జయ జయహే తెలంగాణ " తెలంగాణ గీతంతో సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా సంఘం ప్రధాన కార్యదర్శి 2025-2026కు సంబంధించిన కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు.2009లో ప్రారంభించిన ఈ పొదుపు సంఘం ద్వారా సంఘంలోని సభ్యులకు అవసరానికి ఆర్థిక రుణాలు అందించడంతోపాటు వివిధ సేవా సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.సంఘంలో మొత్తం1 86 మంది సభ్యులు ఉన్నారని,వీరందరు



ప్రతినెల కొంత నగదును పొదుపు చేసిన తక్కువ వడ్డీతో రుణాలు పొంది తమ అవసరాలను తీర్చుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా కొందరు సభ్యులు సంఘం అభివృద్ధి,రుణాలు పొందుటలో చిన్న చిన్న ఇబ్బందులను,సలహాలు అందించారు.సభ అనంతరం సభ్యులకు బహుమతులను అందజేయటంతో పాటు 60 ఏళ్ళు నిండిన సభ్యులకు నగదు రూపంలో పింఛన్లు అందజేశారు.సభకు విచ్చేసిన వారందరికీ భోజన వసతిని ఏర్పాటు చేశారు.సంఘం కార్యవర్గ సభ్యులు కే.గణేష్,సిద్ధం శ్రీనివాస్, కే.రవీందర్ రెడ్డి, ఎన్. నర్సింహా, ఎం.మల్లేష్, పి.వెంకటేష్, డిఆంజనేయులు, మల్లిఖార్జున్ గౌడ్, ఎస్. శ్రీకాంత్ ,కే.శ్రీనివాస్, అమర్ కుమార్, ఎస్ వెంకటేశ్వర్లు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మీత్రుని కుటుంబాన్ని పరామర్శించిన తోటి స్నేహితులు



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 19 నేటి శుభోదయ: చిన్న నాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన తోటి స్నేహితులు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలోని చిన్ననాటి మిత్రుడు,జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నీరుకుళ్ళలో 1991-1992 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన గోవిందు కుమారస్వామి తండ్రి ప్రముఖ ఒగ్గు కళాకారుడు గోవిందు కొమరయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి వారి తండ్రి ఆత్మ శాంతించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పావుశెట్టి శ్రీనివాస్, చిట్టి బొమ్మల పరమేశ్వర్,ఓదెల రవికుమార్,కందికొండ రాజేందర్,ఉప్పునూతుల కోటి,తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**హ్యాపీ బర్త్ డే బాబు గారూ..**

**అసాధారణ రాజకీయ దురంధరుడు..**

**తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కితాబు**

**గుర్తుకొస్తున్నాయి అంటూ.. "బాబు" ఆశయాల జ్ఞాపకాల అడుగు జాడల్లో పయనం..**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ**

**తెలంగాణ ప్రాంతానికి బాబు చేసిన సేవలు అద్భుతమైనవనీ ప్రశంస**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 19: రాజకీయ వ్యూహాలు, మొక్కవోని దీక్ష, భవిష్యత్‌పై పక్కా ప్రణాళిక, తెలుగు రాష్ట్రాలను ముందువరుసలో నిలపాలన్న ప్రత్యేక విజన్.. అభివృద్ధి కాముకుడు..! అలుపెరగని నాయకుడు..! పడిన ప్రతిసారీ ఉవ్వెత్తున ఎగిసే కెరటం.. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితం ఆద్యంతం సంఘర్షణల మయం.. అయినా ఆయనను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాయి.. ఆయన మరెవరో కాదు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రేపు ఆయన 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజయ గాధలను మీడియాకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని గత వారం రోజులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంకా ఆయన చేపట్టిన పాదయాత్ర తదితర విషయాలకు సంబంధించిన ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సందర్శించి కార్యకర్తలను తరదైన శైలిలో చైతన్య పరుస్తున్నారు. నారా చంద్రబాబు నాయుడు జన్మదినని పురస్కరించుకొని ఇప్పటికే జిల్లాలోని కమ్మదనం అటవీ క్షేత్రంలో అనాటి ప్రపంచ అధ్యక్షుడు ఉల్ఫెన్ సన్ సందర్శించిన అడుగుజాడలను మళ్లీ ఒకసారి కార్యకర్తలతో కలిసి సందర్శించారు. కమ్మదనం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సేవలను కొని అడుగులని సందర్శించి విద్యార్థులతో బాబు ఆశయాలను పంచుకున్నారు. అంతేకాదు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మూసాపేటలో గల రిసోర్స్ సెంటర్ ను సందర్శించారు. జోగులాంబ దేవాలయంలో ఆనాడు చంద్రబాబు హయాంలో నిర్మించిన గ్రూప్ టెంపుల్స్ పథకం కింద నిర్మించిన కట్టడాలను సందర్శించారు. మెదక్ జిల్లాలో పెద్దిరెడ్డిపేట ఆలయాన్ని సందర్శించి ఆనాటి కుల వివక్షతపై పోరాడిన తీరును స్థానికులకు వివరించారు. నల్గొండ జిల్లా భువనగిరిలో ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రామానంద తీర్థ గ్రామీణ గ్రామీణ పరిశ్రమను సందర్శించి స్థానిక నాయకులలో ఉత్సాహం నింపారు. అదేవిధంగా భూధాన్ పోచంపల్లిలో వినోబాభావే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.. అంతే కాకుండా వారి సేవలను కొనియాడుతూ టూరిజం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వట్టెం గ్రామంలో ఆనాడు బ్రిటన్ ప్రధాని టోనీ బ్లెయిర్ సందర్శించిన ప్రాంతాన్ని బక్కని నరసింహులు మళ్ళీ సందర్శించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆయన విజన్ దూర దృష్టిని నేటి యువతకు మీడియా ద్వారా విశదికరించారు. ముఖ్యంగా ఆనాడు పాలమూరు జిల్లాలో ప్రతిపక్ష హోదాలో 2012 లో అక్టోబర్ 22వ తేదీన పాదయాత్ర ద్వారా జిల్లాలో ప్రవేశించారు. జిల్లాలో 16 రోజుల్లో 199 కిలోమీటర్లు పర్యటించిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ఆనాడు రంగారెడ్డి మెదక్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, కరీంనగర్ తదితర జిల్లాలలో 1353 కిలోమీటర్ల మేర చేసిన పాదయాత్రకు సంబంధించి కూడా అనేక విషయాలను మీడియాతో పంచుకున్నారు.

### భవిష్యత్తుపై పక్క ప్రణాళిక ఉన్న నేత చంద్రబాబు

**- బక్కని నరసింహులు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారనీ శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారనీ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినము సందర్భంగా షాద్ నగర్ లో బక్కని నర్సింహులు మీడియాకు పలు విషయాలు వివరించారు. నారా చంద్రబాబు నాయుడు స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయనీ డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆనాడు సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారనీ 'పనిచేసే ముఖ్యమంత్రి' అన్న పేరు చాలా త్వరగా వచ్చిందన్నారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడ్డ పాలమూరు జిల్లాలో షాద్ నగర్ కు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఉల్ఫెన్ సన్, అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలకు బిల్ క్లింటన్, అదేవిధంగా ఆనాటి ఉమ్మడి జిల్లాలోని వట్టెం గ్రామానికి టోనీ బ్లేయర్ దంపతులు కూడా అభివృద్ధి కోసం ఈ ప్రాంతానికి తీసుకువచ్చిన చరిత్ర చంద్రబాబుదని అన్నారు..



# ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

**నేషనల్ పోలీస్ అకాడమీ రిటైర్డ్ డైరెక్టర్ అరుణ బహుగుణ ఐపీఎస్**

**ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ.**

**బూర్గుల నర్సింగరావు మనుమడు రాజారావు మేల్కొటే జ్ఞాపకార్థంగా కార్యక్రమాలు**

**ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి**

**మేల్కొటే తల్లి మాళవిక**

**బూర్గుల, కాశిరెడ్డిగూడ, కడియాలకుంట, బూర్గడ్డతండా పంచాయతీ పరిధిలో పంపిణీ**

**ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరక్టర్ అరుణ బహుగుణ, ఏసీపీ లక్ష్మీ నారాయణ, షాద్‌నగర్ సీఐ సీతారాం, ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్, నరసింగ రావు కుమార్తె మాళవిక మెల్కోటి, ప్రగతి కార్యదర్శి ప్రవీణ్ అగర్వాల్, నూపూర్, అరుణ, ప్రణయ్ బహుగుణ తదితరులు.**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 19: గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని నేషనల్ పోలీస్ అకాడమీ రిటైర్డ్ డైరెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి మహిళా ఐపీఎస్ అరుణ బహుగుణ అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు, బూర్గుల గ్రామ మాజీ సర్పంచ్ బూర్గుల నరసింగ రావు కుటుంబ సభ్యులు కపిల్ రాజారావు మెల్కోటి జ్ఞాపకార్థంగా బూరుగడ్డ తండా, కడియాలకుంట, బూర్గుల, కాశిరెడ్డిగూడ గ్రామాల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు కథల పుస్తకాల పంపిణీ కార్యక్రమాలని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్ ఆధ్వర్యంలో కాశిరెడ్డిగూడలో 135బ్యాగ్‌లను, బూర్గులలో 275 బ్యాగులను, కడియాలకుంటలో 42 బ్యాగులను, బూర్ గడ్డ తండాలో 82 బ్యాగ్‌లను, పంపిణీ చేశారు. అనంతరం మిగతా ఉమ్మడి బూర్గుల గ్రామ పంచాయతీ మొత్తంలో 1000 బ్యాగులు విద్యార్థులకి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరక్టర్ అరుణ బహుగుణ, ఏసీపీ లక్ష్మీ నారాయణ, షాద్‌నగర్ సీఐ సీతారాం, ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్, నరసింగ రావు కుమార్తె మాళవిక మెల్కోటి, ప్రగతి కార్యదర్శి ప్రవీణ్ అగర్వాల్, నూపూర్, అరుణ, ప్రణయ్ బహుగుణ, షాద్‌నగర్ ఎస్ఐ రాజేష్, మూడు గ్రామాల సర్పంచులు, పంచాయతీ సభ్యులు, రిటైర్డ్ ఎంఈఓ గణేష్ కుమార్, రిటైర్డ్ జీహెచ్ఎం రమేష్,, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బూర్గుల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో దివంగత కపిల్ రాజారావు మేల్కొటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రిటైర్డ్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరక్టర్ అరుణ బహుగుణ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల్ని చదువులో ప్రోత్సహించి ఉన్నత స్థాయిలో స్థిరపడేలాగా చూడాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలను చదువు దూరం చేయకుండా చూడాలని, వారిని బాగా చదివిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. కపిల్ రాజారావు మెల్కొటి ఎంతో ఉన్నతంగా చదువుకొని బూర్గుల గ్రామానికి మంచి చేయాలని ఎప్పుడు కోరుకునే వాడు అని ఆమె గుర్తు చేశారు. ఆయన జ్ఞాపకార్థం నేడు చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు బూర్గుల నర్సింగరావు కుటుంబ సభ్యులు నిరంతరం అండగా నిలుస్తూ ఉంటారని, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ద్వారా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కపిల్ రాజారావు మేల్కొటి తల్లి మాళవిక మాట్లాడుతూ... పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ప్రోత్సహించారు. తమ బిడ్డ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే వారు అని, ఆయన ఆశయా సాధన కోసం నేడు ఉమ్మడి బూర్గుల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలల్లోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఏసీబీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఉన్నత చదువులతోనే సమాజంలో గౌరవం, హోదా దక్కుతుందన్నారు. ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ కంప్యూటర్ కోర్సులు లాంటి విద్యాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ, జగదీశ్, ప్రగతి, శ్రీకాంత్, కార్తిక్, తులసి, లావణ్య, శ్రుతి, కడియాల కుంట తాండ డిప్యూటీ సర్పంచ్ తావు సింగ్ నాయక్, వార్డ్ సభ్యులు చాట్ పట రవీందర్ నాయక్, గోపి నాయక్, ప్రియాంక దేవేందర్ నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యా నాయక్ అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశ వర్కర్ సరిత, శ్రీను నాయక్, చిట్టి నందిని తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, ట్రంప్, నిర్ణయాల వల్ల భారత దేశ రైతన్నకు అన్యాయం

**వెంటనే యూఎస్ ట్రేడ్ డీల్ ను వెనక్కి తీసుకోవాలి.**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 19: మోడీ, ట్రంప్, నిర్ణయాల వల్ల భారతదేశ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే యూఎస్ ట్రేడ్ డీల్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ట్రంప్,మోడీ భారత రైతన్నల ప్రాణాలతో చెలగటమడుతున్నారని యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల రైతన్నలకు ఇక ఆత్మహత్యలె శరణ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల ఈ దేశ రైతన్నలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతులు పండించిన పంటకు ధర తగ్గితే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీన్ని పక్కన పెట్టేసిన మోడీ అమెరికాకు లొంగి భారత రైతన్నకు అన్యాయం చేస్తున్నారని గతంలో కూడా మూడు రైతు నల్ల చట్టాలను తీసుకొస్తే రాహుల్ గాంధీ మల్లికార్జున ఖార్గే ఆధ్వర్యంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడమని భారతదేశ వ్యవసాయ రంగాన్ని అమెరికా వ్యాణిజ్య సంస్థల ముందు మోడీ తాకట్టు పెట్టారని ఆదానీ, అంబానీలా కాపాడాందుకే దేశవ్యాప్తంగా రైతులకు మోడీ నిర్ణయాల వల్ల నష్టం జరుగుతుందని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతూ ఈ దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పార్లమెంటులో పోరాడుతున్నారని కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం మహిళా బిల్లు ముసుగులో ఢిలిమెడిటేషన్ బిల్లు తెచ్చారని దాన్ని ఆయా ప్రాంతీయ పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా వ్యతిరేకించిందని బీజేపీ ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరును ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్,సంతోష్ గౌడ్,షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వం వైస్ చైర్మన్ అందె మోహన్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి జంగా నర్సింహా, శేఖర్,రఘు, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.ం

## ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ (టిఓఎస్ ఎస్) పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ 20 నుండి 27 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ (టిఓఎస్ ఎస్) పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.**

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తా: పీసరి మహిపాల్ రెడ్డి

శామీర్ పేట, ఏప్రిల్ 19:సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం భాగంగా బీఎల్ఏలు, మండలాలు, పట్టణాలు, డివిజన్లు, గ్రామ స్థాయి కాంగ్రెస్ కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి తెలిపారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, కమిటీల నిర్మాణానికి తనను కోఆర్డినేటర్‌గా నియమించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సంస్థాగత వ్యవస్థను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి కార్యకర్తలకు మరింత ఉత్సాహం కలిగేలా పనిచేస్తానని పేర్కొన్నారు.

## తక్కువగా బయటకు వెళ్ళండి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోండి



### చారకొండ మోహన్ కుమార్

వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్న వేళ తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమైనది. అధిక ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యమైన సూచనలు తగినంత నీరు తాగండి రోజుకు కనీసం 34 లీటర్ల నీరు తాగాలి. దాహం లేకపోయినా తాగడం మంచిది. మధ్యాహ్నం వేడి సమయంలో బయటకు వెళ్లకండి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 వరకు బయట తిరగడం తగ్గించండి. లేత రంగు, పలుచటి దుస్తులు ధరించండి కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. సూర్యరశ్మి నుంచి రక్షణ బయటకు వెళ్లేటప్పుడు టోపీ, అంబ్రెల్లా లేదా గుడ్డ ఉపయోగించండి తేలికపాటి ఆహారం తీసుకోండి మసాలా, వేయించిన ఆహారం తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. ఓఆర్ఎస్ లేదా నిమ్మరసం తాగండి శరీరంలో ఉప్పులు, నీరు సమతుల్యం ఉండేందుకు ఇది ఉపయోగపడుతుంది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి వీరికి వేడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ అవసరం అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టకండి ఇది ప్రమాదకరం. గమనించాల్సిన లక్షణాలు (హీట్ స్ట్రోక్) అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు,చెమట రాకపోవడం, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి వైద్య సహాయం తీసుకోండి. ఈ చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎండల ప్రభావం నుంచి మనం సురక్షితంగా ఉండగలం, మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవచ్చు అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు.

## హిందూ మహాసమ్మేళనానికి ముఖ్య అతిథిగా జగద్గిరి గుట్ట కేదరీనాథ్ క్షేత్ర దిపతి శివ రుద్ర సాధువు



రాజేంద్ర నగర్,ఏప్రిల్19(నేటి శుభోదయ):కిస్మాత్ పూర్ లో ఆదివారం రాత్రి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు స్థానిక ప్రాంతాలకు చెందిన హిందూ సోదరి సోదరీమణులు వందలాదిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ హిందూ మహాసమ్మేళనానికి ముఖ్య అతిథిగా జగద్గిరి గుట్ట కేదరీనాథ్ క్షేత్ర దిపతి శివ రుద్ర సాధువు,విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సత్సంగ్ ప్రమోద్ పందరీనాథ్,ఎంజీబిటి ప్రొఫెసర్ సుధారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## ప్రగతి ఎన్‌క్లేవ్‌లో ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళన ఉత్సవం



మియాపూర్ నేటి శుభోదయ .. : అదివారము రోజు మియాపూర్‌లోని ప్రగతి ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువత, మహిళలు మరియు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని సామాజిక ఐక్యతను ప్రతిబింబించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా నిలిచినవి చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు. ముఖ్యంగా మహిషాసుర మర్దిని నృత్యం, వందేమాతరం నృత్యం, ఓంకారరూపిణి, శ్రీరామ పట్టాభిషేకం,ఆనంద తాండవం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామిజీ , హిందూ ధర్మ మహత్యాన్ని వివరించి, శాంతి మరియు ఆరోగ్యానికి యోగ ముద్రల ఆచరణతో పాటు పౌర బాధ్యతలను పాటించాలని సందేశమిచ్చారు. ఆయన సందేశం సభికులను ఆలోచింపజేసింది.విశిష్ట అతిథి రాజేశ్వరి బుద్ధిరాజు , పంచ పరివర్తన అంశాన్ని వివరిస్తూ కుటుంబ విలువలు, పౌర బాధ్యత, సామాజిక చైతన్యంపై అవగాహన కల్పించారు. అలాగే శ్రీరాముని ధర్మబోధను ప్రస్తావిస్తూ, ధర్మం కోసం యుద్ధం కొన్ని సందర్భాల్లో తప్పనిసరి అయినప్పటికీ, ప్రాణ నష్టం తగ్గించే విధంగా ఆచరణలో ఉండాలని సూచించారు.మరో విశిష్ట అతిథి రాంపల్లి మల్లికార్జున్ హిందూ ధర్మ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. స్వామి వివేకానంద ఆలోచనలు మరియు కార్యాచరణను గుర్తుచేస్తూ, యువత మంచి మార్గంలో నడవాలని ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమం




ద్వారా సాంస్కృతిక చైతన్యం, హిందూ ఐక్యత, ధర్మ మార్గం పట్ల ప్రజల్లో మంచి స్పందన ఏర్పడింది. ఆకర్షణీయంగా అలంకరించిన వేదిక మరియు సమగ్ర ఏర్పాట్లు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.హిందూ సమ్మేళన ఉత్సవ సమితి, బాలాజీ బస్తీ, మియాపూర్ సభ్యులు వాలంటీర్లు ఎంతో కృషితో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించి సేవా భావాన్ని చాటిచెప్పారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రేక్షకులు నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# ఏలూరు ప్రజల అభిమానాన్ని మర్చిపోను

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్
- హైదరాబాద్ డ్రగ్ కేసుతో నాకు సంబంధం లేదు
- నేను ఏ తప్పు చేయలేదు -40 రోజుల తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు, అభిమానులు



ఏలూరు, నేటి శుభోదయ ::: తాను నిష్కళంకితుడననీ, హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తన పాత్ర ఏమీ లేదని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఒక ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీకి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొన్న తరువాత ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం తొలిసారిగా ఏలూరులో అడుగు పెట్టారు. మధ్యాహ్న 12.40 సమయంలో ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంకు చేరుకున్న ఎంపీకి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడకు వచ్చిన మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తాను ఏ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్ని తప్పని, డ్రగ్స్ కేసు విచారణలో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. కేసు ఇంకా విచారణ దశలోనే ఉన్నందున దానిపై ఎక్కువగా మాట్లాడలేనని, మీడియా సంయమనం పాటించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. తాను ఏ తప్పు చేయకపోయినా మీడియాలో వచ్చిన కథనాలతో మనస్థాపానికి గురయ్యాయని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు తనకు మద్దతుగా నిలిచారన్నారు. కష్ట సమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంటు అభివృద్ధికి అంకితమై పని చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

### - ఎంపీను కలిసిన ఎమ్మెల్యేలు, నేతలు

దాదాపు 40 రోజుల తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను టీడీపీ జిల్లా అధ్యక్షులు , ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, రోషన్ కుమార్, ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు.

### - ఎంపీకి భారీ స్వాగతం

ఉదయం 10.40 సమయంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి బయటకు రాగానే అభిమానులు పూలవర్షం కురిపించారు. వారి ప్రేమాభిమానాలతో తడిసి ముద్దైన ఎంపీ కాసేపు భావోద్వేగానికి గురయ్యారు. గన్నవరం నుంచి భారీ ర్యాలీగా ఏలూరు బయలుదేరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెంట దాదాపు 300కు పైగా కార్లు వాహనాలతో అభిమానులు అనుసరించారు. ప్లకార్డులు, బ్యానర్లతో భారీగా తరలివచ్చిన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఎంపీ పుట్టా కు మద్దతుగా నినాదాలు చేశారు. ఏలూరు నగరంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎంపీ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలిరావడంతో క్యాంపు కార్యాలయం ఉన్న శాంతినగర్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి.

## మేలిగిరిపేట గ్రామంలో ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి. కార్యక్రమానికి హాజరైన డి డబ్ల్యు ఓ శ్రీమతి లలిత కుమారి... పిల్లలలో శారీరక మానసిక అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని బి డబ్ల్యు ఓ అధికారి శ్రీమతి లలిత కుమారి అన్నారు. సదాశివపేట మండలం మెలిగిటి పేట గ్రామంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమంలో శ్రీమతి లలితా కుమారి, సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ పిల్లల యొక్క మెదడు అభివృద్ధికి వారు తీసుకునే ఆహారం పట్ల జాగ్రత్తలు వహించాలని అన్నారు. పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరుగుతుంటేనే వారి శరీరక వృద్ధి కూడా పెరుగుతుందని దానికి తగిన జాగ్రత్తలు అవసరమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని అన్నారు. పుట్టిన నుండి ఆరు సంవత్సరాల వయసు వచ్చే వరకు వారి మానసిక అభివృద్ధి పెంపొందించడానికి పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లకు సహకరించాలని పిల్లల ఆరోగ్యమే మహాభాగ్యము అన్న సామెతను నిజం చేయాలని వారు అన్నారు. పిల్లలకు బయటి పదార్థాలను తినకుండా ఉండేటట్లు చూసే బాధ్యత తల్లిదండ్రులని అదేవిధంగా వారికి చిరుధాన్యాల ద్వారా పండిన పంటలను ఆకుకూరల వంటకాలను పండ్లను తినేటట్టు చూడాలని అన్నారు. పిల్లల ఆరోగ్యం పెరుగుదల విషయంలో ప్రభుత్వం ద్వారా అందించే పోషకాలతో కూడిన పదార్థాలను తీసుకోవాలని మీకు ఏమైనా సందేహాలు ఉంటే అంగన్వాడి టీచర్ను సంప్రదించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ కోఆర్డినేటర్ సౌమ్య ఉమెన్ ఎంపవర్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ పల్లవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 23వ తేదీ వరకు ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతుందని పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మిలిగిరి పేట గ్రామ పాఠశాల హెడ్మాస్టర్ అంగన్వాడీ సూపర్వైజర్లు పోషణ్ అభయాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ గ్రామ ఉపసర్పంచ్ యాదయ్య వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్ ఇందిరమ్మ మీనా మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములు చిన్న పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జలపాతం ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మేయర్ నీరజ



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం పి జి కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ జలపాతం ఎగ్జిబిషన్ ను నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగందర్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో సాయంత్రం వేళ అటవిడుపుగా అన్ని వయస్సుల వారిని ఈ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటుదని చెప్పారు. ఈ సారి జలపాతం ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణ గా పురజనుల ఆదరణ చూర గోంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. వీటితో పాటు ఎన్నో ప్రత్యేక ఆకర్షణలు ఉన్నాయన్నారు. అనంతరం నిర్వాహకులు అమర్లపూడి బాల శౌరి,తుమ్మా అప్పిరెడ్డి,ఉమా మహేశ్వర్ రాజు, గడ్డం అచ్చయ్య, వాసు,మాట్లాడుతూ ఈ ఎగ్జిభీషన్ దాదాపు 60రోజులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్ రావూరి సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

## 4లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దుచేయాలి

### మే 1 న అన్ని గ్రామాలలో సీఐటీయూ జెండా ఎగురవేయాలని పిలుపు.:సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి బషీర్



వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 19 నేటి శుభోదయ: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ మొత్తం కార్మిక వర్గానికి హాని చేసేలా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ బషీర్ డిమాండ్ చేశారు.ఆదివారం వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలో సీఐటీయూ మండల శాఖ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు గీసుకొండ మండల కన్వీనర్ తొగిటి బ్రహ్మాచారి అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ బషీర్ విచ్చేసి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.అంగన్వాడీ టీచర్స్ కి ఆరోగ్య కార్యకర్తలకు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల, ఉద్యోగులకు కనీస వేతనం నెలకు రూ“ 26,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర 1996 చట్టంలోని అంశాలను అన్నిటిని అమలు చేయాలని.బిల్డింగ్ నిజమైన కార్మికులకు పెండింగ్ బిల్లును వెంటనే ఇయ్యాలని కోరారు.మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో సిఐటియు జెండా ఎగురవేయాలని ఉద్యోగ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోలా నిర్మల పసుల రాధ రమేష్, సురేష్, వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థలను ఆదివారం ప్రారంభించారు.మొదటగా 45వ డివిజన్‌లోని మయూరి సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం 18వ డివిజన్‌లో ప్రారంభించిన మణికంఠ టూర్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. తరువాత 20వ డివిజన్ మమత రోడ్డులో నిర్మించిన ఆహార వీధి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. 25వ డివిజన్‌లోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఆయన, బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన జేకేఎం సోలార్ పవర్ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు.తదనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. 47వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు నాళం సతీష్ ఆధ్వర్యంలో కేబుల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన దుకాణాల చిరు వ్యాపారులకు అధికారిక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ యారగర్ల హనుమంతరావు, ఖమ్మం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నాయకులు మహమ్మద్ ఆశ్రిఫ్, రాపర్తి శరత్, తుపాకుల ఏడుకొండలు, మండడపు మనోహరరావు, తుపాకుల శ్రీను, దానాల రమణ, పత్తికొండ శ్రీనివాసులు, ఎల్నాటి కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పక్షిలో కనిపించిన తల్లి ప్రేమ మనసును కదిలించిన ప్రకృతి పాఠం

### తల్లి ప్రేమకు హద్దులేవు అది మనిషి అయినా, పక్షి అయినా ప్రకృతి నేర్పిన మాతృ ప్రేమ సత్యం




వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని ఈరోజు పెద్ద మారూర్ గ్రామంలో కృష్ణా నది తీరంలోని పరిహారక ప్రాంతంలో ఉదయం జరిగిన ఒక చిన్న సంఘటన నా హృదయాన్ని లోతుగా తాకింది. ఈ సందర్భంగా అనికలి శివరాముడు గారు ఒక సందేశాన్ని తెలియజేస్తూ, రోజువారి వాకింగ్‌కు వెళ్ళాను.నది ఒడ్డున నడుస్తూ ఉండగా, ఒక చిన్న పక్షి తన గుడ్ల దగ్గర కాపలా కాస్తూ కనిపించింది. నేను ఆ దిశగా దగ్గరికి వెళుతుండగానే, అది ఒక్కసారిగా భయంతో గట్టిగా అరవడం ప్రారంభించింది. తన పిల్లలకు ఎలాంటి ప్రమాదం కలగకూడదనే ఆందోళనతో, నన్ను ఎదుర్కొంటూ ధైర్యంగా నిలబడింది. ఆ చిన్న జీవి చూపించిన అపారమైన ప్రేమ, రక్షణ భావం నా మనసును కదిలించింది.ఆ సమయంలో అనికలి శివరాముడు గారికీ ఈ దృశ్యం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆ దృశ్యం చూసిన వెంటనే నాకు మహాభారతంలోని “జరిత పక్షి” కథ గుర్తుకు వచ్చింది. ఆ కథలో కూడా తల్లి తన పిల్లల కోసం పడే వేదన, చూపించే త్యాగం ఎంతో హృదయాన్ని కదిలిస్తుంది. అదే భావం ఈరోజు నిజ జీవితంలో నా కళ్లముందు ప్రత్యక్షంగా కనిపించింది.అప్పుడు నాకు స్పష్టంగా అర్థమైంది ప్రేమ అనేది మనుషులకే పరిమితం కాదుఁ ప్రతి జీవిలోనూ అదే అనురాగం, అదే మమకారం ఉంటుంది. తల్లి హృదయం ఎక్కడైనా ఒకటే అది మనిషి అయినా, పక్షి అయినా.తల్లి ప్రేమ అంటే: తన పిల్లల కోసం ప్రాణాలకైనా తెగించే అపార ధైర్యం ఎప్పటికీ తగ్గని రక్షణ భావం నిస్వార్థమైన అనురాగం ప్రకృతి మనకు ఇలాంటి అనేక అమూల్యమైన జీవన పాఠాలను నేర్పిస్తుంది. మనం గమనిస్తే, ప్రతి చిన్న సంఘటనలోనూ గొప్ప అర్థం దాగి ఉంటుంది.మన పురాణాలు, ఇతిహాసాలు చెప్పేవి కేవలం కథలు మాత్రమే కావుఁ అవి మన జీవితంలో ప్రతిరోజూ జరిగే నిజాల ప్రతిబింబాలే. ప్రకృతిలో కనిపించే ఈ చిన్న సంఘటనలు కూడా ఆ మహత్తర సత్యాలను మనకు గుర్తు చేస్తుంటాయి.

## దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ కు

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యమాల ముద్దుబిడ్డ నిస్వార్థపరుడు కల్మషం లేని వ్యక్తి దేవని రమేష్ మాదిగ దళిత రత్న గ్రహీతను ఘనంగా సన్మానించు గ్రామ అధ్యక్షులు నీరడి సహదేవ్ మాదిగ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి ఉద్యమంలో ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడుపుకుంటూ వస్తున్న దేవని రమేష్ మాదిగ ఉద్యమాభి వందనాలు. విద్యార్థి దశ నుండి అనేక కార్యక్రమంలో పాల్గొని ఎన్నో అవమానాలు ఎన్నో అణిచివేతలు అనుభవించుకుంటూ ఆర్థిక స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు దళిత రత్న అవార్డుతో తెలంగాణ ప్రభుత్వం సత్కరించడం ఇలాంటి అవార్డు మన జాతి బిడ్డకు రావడం చాలా సంతోషంగా ఉంది అని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ సలహాదారులు బండారు ఉమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగకీ దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు డి ఎన్ సహదేవ్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఒక పాటతో కూడా ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ సుదీర్ఘంగా దళిత ఉద్యమాలలో పని చేస్తున్న తనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేత అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డు తనలో బాధ్యతను పెంచిందని ఇక ముందు ఇలాగే కొనసాగిస్తానని నాతో పాటు ఉద్యమాల్లో పాలుపంచుకున్న వారికి, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నాపై అభిమానంతో ఉద్యమ స్ఫూర్తితో సన్మానించిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు డిఎన్ శ్యాం ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు బండారి కురుమూర్తి మాదిగ, బండారి ఉమేష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బోరెల్లి స్వాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధికార ప్రతినిధి నాగపూర్ రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి నరసింహ మాదిగ, బండారు మహేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

సోమవారం - 20 - ఏప్రిల్ - 2026

## వర్గ, సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి నివాళి

**యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి వర్గ,సామాజిక జమిలి పోరాటాల బలోపేతమే కామ్రేడ్ మహ్మద్ గౌస్ కి నివాళి అర్పించడమే అని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్ అన్నారు. యంసిపిఐ(యు) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్, ముజఫర్ అహ్మద్ నగర్ లోని ఎం సి పి ఐ యు ఆఫీస్ తాండ్ర రామచంద్రయ్య భవన్ లో మహమ్మద్ గౌస్ కి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... మనదేశంలో తరతరాలుగా దోపిడి వ్యవస్థతో పాటు కుల,మత అణిచివేత అసమానతల వ్యవస్థ ఉందని అన్నారు. దోపిడి,అవినీతి రహిత భారత సమాజం ఉండే విధంగా విప్లవం సాధించాలంటే మనిషి మనిషికి అడ్డుగోడలుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపాలని అప్పుడే సమానత్వంతో కూడిన వ్యవస్థ సాధ్యమైతుందని కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశించారని అన్నారు. అందుకు యంసిపిఐ(యు) కార్యక్రమంలో భాగంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్య కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తు చేశారు. అలాగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,అమర జీవులు కామ్రేడ్స్ మద్ది కాయల ఓంకార్,భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్) ల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే భారతదేశంలో వర్గ,సామాజిక పోరాటాల బలోపేతానికి తన చివరి వరకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మనువాద మతోన్మాద చర్యలకు, రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలంటే దేశంలో,రాష్ట్రంలో వర్గ,సామాజిక జమిలి పోరాటాలు బలోపేతం కావాలని అన్నారు. కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కూడా ఇదే ఆశించి చివరి వరకు అలుపెరగకుండా కృషి చేశారని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాల బలోపేతమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి మనం అర్పించే ఘనమైన నివాళి అని ముగించారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య , వనం సుధాకర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి.భాగ్యమ్మ,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు,పి యాదగిరి,ఎస్ లక్ష్మణ్ శ్యాంసుందర్, పార్టీ సభ్యులు కే రాజు, జి శివాని, అప్సర్ బేగం,వి.రాధ,బి రవి, ఎం రాములు, ఎస్ రాజు, గురువయ్య, కే చొక్కాం, దప్పు రాజు, ఎం నరసింహ, తదితరులు హాజరై మహమ్మద్ గౌస్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

## నేడు కాళేశ్వరం ఆలయ పునః ప్రతిష్ట పనులకు శంకుస్థాపన



మంథని / భూపాలపల్లి, ఏప్రిల్ -19, నేటిశుభోదయ :సోమవారం కాళేశ్వరం ఆలయ పునః ప్రతిష్ట పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, ఐ ఎస్ డబ్ల్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలకు వైద్యులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. అలాగే సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**-గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్టిపన**



నేటిశుభోదయ:తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణ గౌడ సంఘం అధ్యక్షులు తిరుమణ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్.స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుల్ల వీరేందర్ గౌడ్,జాతీయ ఓబిసి కమిషన్ సభ్యులు ఆచారి,పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,టాస్క్ సీఈవో చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్,జేపీసీ చైర్మన్ సదానంద గౌడ్,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో విరత్వానికి, పట్టుదలకు, సామాజిక న్యాయానికి మారుపేరైన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భవ్య విగ్రహాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్టించుకోవడం జరుగిందని వెల్జాల్ గ్రామంలోని హైస్కూల్ రోడ్డులో ప్రధాన రహదారిపై పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ అత్యంత వైభవంగా ఆవిష్కరించడం జరిగిందని,తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వానరాశి రాములమ్మ,వెల్జాల్ గౌడ సంఘం నాయకులు,వార్డు సభ్యులు, శేఖర్,ఎల్లమ్మ,సుభాన్, శ్రీరామ్, చిన్నకేశవులు,వివిధ పార్టీ ల నాయకులు, దోకూరి ప్రభాకర్ రెడ్డి,రవి గౌడ్,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘు రాములు,మరియు ఆమంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సి వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ .అంజయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ సర్పంచులు వి జైపాల్ రెడ్డి,పి. రమేష్ యాదవ్, టి సత్యనారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి.కృష్ణయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ నాయకులు పి అశోక్ బాబు ఏ వెంకటరెడ్డి, ఎండి యూసుఫ్, వి రాజు, పులిజాల విష్ణు, లింగం యాదవ్, ఏ సాయి కుమార్ గౌడ్, టి ప్రకాష్ గౌడ్,నరేందర్ గౌడ్,లచ్చయ్య గౌడ్,యుగంధర్ గౌడ్,ప్రసాద్ గౌడ్, శ్రీశైలం గౌడ్, రవి గౌడ్,అనిల్ గౌడ్, గౌడ్, అవినాష్ గౌడ్,సంఘం నాయకులు,వివిధ పార్టీ ల నాయకులు, గ్రామ పెద్దలు మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇ.వి.సతీష్ కుమార్ కు నివాళి అర్పించిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 19 నేటి శుభోదయ: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు సోదరులు, తెలుగు యువత నాయకులు దివంగత ఇ.వి. సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో ఆదివారం హనుమకొండలో డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎంపీ కడియం కావ్య,టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు,మేయర్ గుండు సుధారాణి,మరియు కార్పొరేటర్లు పాల్గొని సతీష్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## అతి చేష్టల వల్ల ప్రమాదాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: రీల్స్ పేరిట ప్రధాన రహదారులలో షూటింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ అదుపుతప్పి ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు కార్లలో రీల్స్ చేస్తూ డోర్ ఓపెన్ చేస్తూ లోయర్ లోకి దూసుకుపోతున్నారు. తృటిలో ప్రమాదాన్ని తప్పించుకుంటున్నారు. రీల్స్ షూటింగ్ ల వల్ల నదులలో కొట్టుకుపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాగే ఫ్రీ వెడ్డింగ్ షూటింగ్ వల్ల కూడా తెలిసి తెలియక ప్రమాదాలు పాలవుతున్నారు. తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరో కోణంలో చూస్తే చెరువుల వద్ద కాలువలలో, నదులలో ఈత కొడుతూ సెల్ఫోన్ ఫోటోలు తీసుకుంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఇటీవల కొందరు నదులలో కొట్టకపోయిన సంఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు కళాశాల విద్యార్థులు సరదాల పేరిట తల్లిదండ్రులకు చెప్పకుండా చెరువులలో గుంటలలో ఈత కొడుతూ సెల్ ఫోన్లు దిగుతూ ప్రమాదాల గురై మరణించిన సంఘటనలు ఎక్కువవుతున్నాయి. వీటి పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అనేక హెచ్చరికలు చేస్తున్న ఈ సంఘటనలు ముఖ్యంగా వేసవి సెలవులు కాలములలో జరుగుతున్నాయి. కావున వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఎంతైనా ఉందని తెలుస్తోంది.

## మొరంగపల్లిలో పిడుగు పడి ఎద్దు మృతి రైతుకు తీవ్ర నష్టం



వికారాబాద్ 19ఏప్రిల్ నేటి శుభోదయ : వికారాబాద్ జిల్లా మోమినుపేట్ మండలం మొరంగపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన రైతు మంగలి రాములకు చెందిన ఎద్దు పశువుల పాకలో కట్టేసి ఉండగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది.సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి బలమైన గాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో పశువుల పాకలో ఉన్న ఎద్దుపై పిడుగు పడటంతో ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో రైతు మంగలి రాములు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. జీవనాధారంగా ఉన్న పశువు కోల్పోవడంతో కుటుంబం ఆర్థికంగా నష్టపోయింది.గ్రామస్థులు సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.75,000 వరకు ఉంటుందని వారు తెలిపారు.

## రైతు భరోసా కింద రాష్ట్రవ్యాప్తంగా 5563 కోట్ల రూపాయలు విడుదల

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



మంథని/కాటారం, ఏప్రిల్ -19,నేటి శుభోదయ:రైతుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 5563 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఆదివారం కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో సోమవారం జరగనున్న రైతు భరోసా నిధుల విడుదల బహిరంగ సభను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిసెట్టి సంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి భారత దేశంలో లక్షా 10 వేల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్ర మని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నిధులు, నీళ్లు, నియామకాల మీద ఏర్పడిన గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తరతరాలకు ఉపయోగపడేలా నివేదికల ఆధారంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం అభివృద్ధికి 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటలకు అనుగుణంగా ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండు దఫాలుగా 12,000 వేల రూపాయలు రైతు భరోసా విడుదల చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తదుపరి 73 లక్షల మంది రైతులకు కోటి 15 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతాంగ సోదరులకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు భరోసా విడుదల కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారం మండలం నస్తురుపల్లి నుండి నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు, రైతు భరోసా, సన్నవడ్లకు క్వింటాళ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేసేందుకు ముందుకెళ్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సోమవారం కాళేశ్వరం సందర్శించి స్వామిని దర్శించుకుంటారని, కాళేశ్వరం అభివృద్ధికి సంబంధించిన 200 కోట్ల రూపాయలతో చేపట్టిన మాస్టర్ ప్రణాళిక కార్యక్రమానికి భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ తదుపరి, మేడిగడ్డ సందర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, సహచర మంత్రులు పాల్గొననున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నాణ్యతలేని బ్యారేజీ నిర్మాణం వల్ల వినియోగించేందుకు వీలుపడకపోవడంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి అధికారులు పుణే పులతో ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్టును వినియోగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. గత.ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడానికి ప్రాధాన్యత ఇచ్చారు కానీ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన తెలిపారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జలవనరుల సంగం నివేదపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల సొమ్మును సద్వినియోగం చేసి ప్రాజెక్టు ఉపయోగపడాలన్న ఆలోచనతో ఉన్నామని తెలిపారు. సీఎం ఈ ప్రాంతానికి రావడం, రైతు భరోసా నిధులు చేయడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యకమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తన ధర్మపత్ని విజయలక్ష్మీ,సమీప బంధువులతో కలిసి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ గొప్ప దైవభక్తులని, యాదగిరిగుట్టను,ఇక్కడ కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దేశంలోనే అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు.ఎంపీ రవిచంద్ర ఆదివారం తన ధర్మపత్ని,బాబాయి-పిన్ని ఆకుల రాజయ్య-స్వరూపరాణి, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,సంగాని రజనీకాంత్,కొత్త లక్ష్మణ్ పటేల్,తూడి జనార్ధన్ తదితరులతో కలిసి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ, కేసీఆర్ యాదగిరిగుట్టను యాదాద్రి దివ్య క్షేత్రంగా తీర్చిదిద్ది అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతో ప్రతినిత్యం వేలాది భక్తులు స్వామిని దర్శించుకుంటున్నారని వివరించారు.ఈ స్వామి వారి కరుణా కటాక్షాలతో వానలు సమృద్ధిగా కురిసి తెలంగాణ పాడి పంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి పదవి చేపట్టి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా పురోగమించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.



## ప్రతిభకు గౌరవం విద్య, ఉద్యోగాల్లో రాణించిన వారికి ఘన సన్మానం

**-బుద్ధ వందనంతో ప్రారంభమైన కార్యక్రమం జెండా ఆవిష్కరణతో ఉత్సాహం**

**-విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రతిభ చూపిన యువతకు ఘన గౌరవం**




వనపర్తి జిల్లా చిన్నంబావి, ఏప్రిల్ 19 నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో ఆదివారం జై భీమ్ నినాదాలతో మారుమోగింది. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుద్ధ వందనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.సంఘం అధ్యక్షుడు బిజ్జ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు దాసరి వెంకటస్వామి, గడ్డం శివుడు, ప్రధాన కార్యదర్శి అన్నలదాసి నాగరాజు తదితరులు జై భీమ్ నినాదాల మధ్య జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతిభావంతులను ఘనంగా సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా దాసరి నాగరాజు సన్మానం పొందగా, గ్రూప్-3 ఉద్యోగాలు సాధించిన గడ్డం హరీష్, అన్నలదాస్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్గా దారా నందిని, ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థిని ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యా రంగంలో గడ్డం అశ్విని (ఓయూ ఫిజిక్స్), గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్య, వార్డు సభ్యులు అన్నలదాసి పురేందర్, మూలే లక్ష్మి, రామకృష్ణ, డాక్టర్ దాసరి కళారంగా తదితరులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక రంగంలో ప్రతిభ చాటుకున్న వనజీవ రామయ్యకు గద్దర్ అవార్డు అందుకున్న సన్మాన చేశారు కార్యక్రమానికి మరింత శోభను తెచ్చింది.సామాజిక చైతన్యం, విద్యా పురోగతి, యువత సాధనలతో నిండిన ఈ వేడుకలు పెద్ద మారూర్లో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచాయి. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ.ప్రపంచ దేశాలు గర్వించే మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.. 135వ జయంతి పురస్కరించుకుని ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం తిరుపతిరావు మాస్ మీడియా ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి, మేధావిగా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.జయంతి వేడుకలలో భాగంగా ఎంపీడీవో గడ్డం కృష్ణయ్య, దాసరి లక్ష్మణ్, కవి, కండక్టర్, ఓయూ తెలుగు విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం పద్మావతి తదితరులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు అధ్యక్షత వహించారు. ప్రముఖులు ఈ సందర్భంగా మాట్లాడిన అంబేద్కర్ను భారతదేశానికి రూపకల్పన చేసిన మహనీయుడిగా అభివర్ణించారు. అంటరాని వర్గానికి చెందిన పేద కుటుంబంలో జన్మించి, అనేక అవమానాలు, అణచివేతలను ఎదుర్కొంటూ స్వయంకృషితో అత్యున్నత స్థానానికి చేరుకున్న మహానుభావుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.అధికార హోదాలు, ధనసంపత్తి ఆయనను ఎప్పుడూ ఆకర్షించలేదని, తనకు నచ్చిన సిద్ధాంతాల కోసం ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా త్యజించి, దళితుల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. “ఈరోజు మనం ఉన్న స్థితి అంబేద్కర్ చూపిన మార్గం వల్లే సాధ్యమైంది” అని వారు స్పష్టం చేశారు.డాక్టర్ గడ్డం పద్మావతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో సమాజంలోని అన్ని వర్గాల సమానత్వాన్ని కాపాడే విధంగా అనేక నిబంధనలు పొందుపరిచిన గొప్ప దూరదృష్టి గల నాయకుడు అంబేద్కర్ అని చెప్పారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే దేశంలోని కోట్లాది ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా జీవిస్తున్నారని పేర్కొన్నారు.యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించగా, గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం విజయలక్ష్మి, నాగరాజు, దాసరి వెంకటస్వామి, గడ్డం శివుడు, గడ్డం శ్రీహరి, దాసి మధుసూదన్, మాజీ ఆడి నెంబర్ గడ్డం నరహరి గడ్డం శ్రీనివాసులు కానిస్టేబుల్ మహేష్, గడ్డం సురేందర్, దాసరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం శూన్యం

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదని,అంతా శూన్యమే కనిపిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఖమ్మం నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో ముగ్గురు నాయకులు ఉన్నా జిల్లాలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ షష్టిపూర్తి సందర్భంగా సందర్భంగా ఖమ్మం మమతా మెడికల్ కాలేజీ మైదానంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి,బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,మెచ్చా నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,అజయ్ కుమార్ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేశారని వివరించారు.రేవంత్ రెడ్డి పాలనలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కు చెందిన నాయకులు, కార్యకర్తలపై వేధింపులు బాగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు.కొత్తగూడెం మునిసిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ దూకుడును నివారించామని,ఈ ఉమ్మడి జిల్లాలో ఇక ముందు అన్నింటిలో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై లోకసభ సభ్యులు తేజస్వి సూర్య, కృష్ణదేవరాయలు నోరు పారేసుకున్నప్పుడు బీఆర్ఎస్ ఎంపీలం గట్టిగా తిప్పికొట్టామన్నారు.అయితే,ఈ విషయంలో తెలంగాణ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు నోరు మెదపకపోవడం విచారకరమన్నారు.మనమందరం ఇదేవిధంగా సంఘటితం గా ముందుకు సాగుతూ ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ సీట్లను గెల్చుకుని మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావును మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం వల్లే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు.పువ్వాడ అజయ్ నిండూనూరేళ్లు ఆయురారోగ్యాలతో అజేయంగా ప్రజా జీవితంలో ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## తునికి ఖాల్సాలో ఘనంగా సి.సి. రోడ్డు పనుల ప్రారంభం




వర్గల్, 19 ఏప్రిల్ : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా వర్గల్ మండల పరిధిలోని తునికి ఖాల్సా గ్రామంలో ఆదివారం సి.సి. రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై, పనులను ప్రారంభించారు.cఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వీలుగా ఈ సి.సి. రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతతో పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టరును కోరారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గీతాలాపనలతో ప్రేక్షకులను ఊర్రూతలూగించిన చిన్నారులు








## -శృతిలయ సంగీత శిక్షణాలయ విద్యార్థిని విద్యార్థుల నృత్యహేల
## ప్రేక్షకులను అలరించిన చిన్నారుల కూచిపూడి నృత్యం

మియాపూర్, ఏప్రిల్ 19 ( నేటి శుభోదయ ) కీ బోర్డు వాయిద్యాలతో చిన్నారులలు తమ గీతాలాపనతో ప్రేక్షకులను ఊర్రూతలూగించారని ముఖ్యఅతిధి పానకంటి నరహరిరావు అన్నారు.ఆదివారం మియాపూర్ లోని శృతిలయా సంగీత శిక్షణాలయం 15వ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. శృతిలయ సంగీత శిక్షణాలయ విద్యార్థిని విద్యార్థులు సంగీత విభావరి, కీ బోర్డు వాయిధ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని అన్నారు. అలాగే చిన్నారుల నృత్య ప్రదర్శన రసవత్తరంగా సాగిందని, ప్రదర్శన కన్నుల విందుగా ఉందని, చిన్నారులు అద్భుతంగా చేసారని పేర్కొన్నారు. మరో అతిథి చింతా రామకృష్ణ మాట్లాడుతూ నిర్వాహకులు గండగండ్ల రామకృష్ణ, రాధికాల కృషి ఫలించిందన్నారు. శృతిలయ సంగీత శిక్షణాలయం లో ని విద్యార్థిని విద్యార్థులు విరింద , మహేందర్, గీతికా, దేవాన్షిక, అద్విత, క్షతీజ్ లు కీబోర్డ్ ప్లే చేస్తూ అందరిని అల్లరింపచేసారని అన్నారు.అతిధి పసుపుల హనుమంతరరావు మాట్లాడుతూ చిన్నారులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించే విధంగా శిక్షణాలయాలు తీర్చిదిద్దుతారనేందుకు ఈ ప్రదర్శనే నిదర్శనమన్నారు. కూచిపూడి నృత్యం పూజ్యతశ్రీ, మాన్విత, తన్విశ్రీలు చక్కగా అభినయించారని, భక్తిగీతాలు, గీతాలను మనస్విని, ప్రణవిలు మనసుకు హద్దుకునేలా పాడారని అభినందించారు.కార్యక్రమానికి రాధా రుక్మిణి వ్యాఖ్యత్తగా వ్యవహరించారు.

9948097409. గండగండ్ల రామకృష్ణ శృతిలయ సంగీత శిక్షణ















## ఎకోరైజ్' ప్రాజెక్టును ప్రారంభించిన శ్రీ చిన జీయర్ స్వామి

### 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' అందరికీ అందుబాటులో నాణ్యమైన సదుపాయాలు



రాజేంద్రనగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' ప్రతిష్టాత్మక నివాస ప్రాజెక్ట్ 'ఎకోరైజ్'ను ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. పరమపూజ్యులు శ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సమక్షంలో, మంగళాశాసనాలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చినజీయర్ స్వామి మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ మంచి ఇల్లు కోరుకుంటారు. కానీ నిజమైన ప్రశాంతత మనస్సులోనుంచే రావాలి. ఆ ప్రశాంతతను కలిగించే వాతావరణం కలిగిన ఇళ్లు నిర్మించడమే ముఖ్యం" అని పేర్కొన్నారు. నేడు పరశురామ జయంతి, రేపు అక్షయ తృతీయ ఇంతటి పుణ్యదినాల్లో ఇలాంటి శుభకార్యాన్ని ప్రారంభించడం శ్రేయస్కరమని ఆశీర్వదించారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యం, ఆధునిక సౌకర్యాల సమ్మిళితంగా రూపుదిద్దుకుంటున్న ఈ 'ఎకోరైజ్' ప్రాజెక్ట్ ఆకర్షణీయంగా నిలుస్తోంది. సుమారు 5.24 ఎకరాల విస్తీర్ణంలో, కేవలం 516 యూనిట్లతో తక్కువ జనసాంద్రతతో ప్రణాళిక రూపొందించాం . 100 శాతం వాస్తు ప్రమాణాలతో 3, 4 ఫ్లాట్లు 2,250 నుంచి 4,695 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులో ఉన్నాయి. ప్రాజెక్ట్‌లో పచ్చదనానికి పెద్దపీట వేస్తూ 1.2 ఎకరాల్లో ల్యాండ్‌స్కేపింగ్, 33,000 చదరపు అడుగుల 'స్కై గార్డెన్స్' ఏర్పాటు చేస్తున్నాము.అదనంగా 57,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ++7 అంతస్తులతో గ్రాండ్ క్లబ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటంతో గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయాలకు సులభంగా చేరుకునే సౌలభ్యం ఉంది. సమీపంలో విద్యాసంస్థలు, ఆధునిక వైద్యశాలలు, జీఎంఆర్ బిజినెస్ పార్క్ ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూరుస్తోంది. అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. తక్కువ ఖర్చుతో



మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరింత విస్తరణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దక్షిణ హైదరాబాద్‌లో నివాసాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లాంచింగ్ సందర్భంగా పరిమిత కాలం పాటు ప్రత్యేక ధరలను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాజేంద్రనగర్ కారిడార్‌లో ప్రీమియం గృహాలను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది సువర్ణావకాశమని వారు పేర్కొన్నారు.

## ఎం హెచ్ రెడ్డి ఎంక్లేవ్ నూతన వెంచర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
### సొంతింటి కల సహకారం చేయడమే తమ లక్ష్యం
### బండి సతీష్ గౌడ్

మేడిపల్లి.నేటిశుభోదయ: సమాజంలో ప్రతి మనిషికి సొంత ఇల్లు అనేది ఒక స్వప్నం దాన్ని సహకారం చేసుకోవడానికి అన్ని వసతులతో కూడిన వెంచర్లు ప్లాట్లు కొనుగోలు చేసి సొంతింటి నిర్మాణం చేపడం పరిపాటి దీన్ని సహకారం చేయడానికి మల్లిపెద్ది

హనుమంత్ రెడ్డి ఎంక్లేవ్ వెంచర్ ను హెచ్ఎండిఏ అప్రూవల్ లేఔట్ టిఎస్ రేరా అనుమతులతో40ఫీట్ రోడ్డు లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్, ఓరి వాటర్ ట్యాంక్ అన్ని సదుపాయాలతో కూడిన నూతన వెంచర్ను మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాచివానిసింగారం ప్రధాన రహదారిలో 14 ఎకరాల్లో ప్లాట్లు చేసి ఓ ఆర్ ఆర్ కు లోపల తక్కువ ధరల్లో ప్లాట్లు అందించి సామాన్యుని సొంతింటి కల సహకారం చేయడానికి బండి సతీష్ గౌడ్, గౌటీ స్వామి కలిచెర్ల స్వామి, ఎస్ ఉదయ్ కుమార్



వెంచర్ పార్ట్నర్లు నూతన వెంచర్ కు శ్రీకారం చుట్టారు. ఆదివారం ఎమ్మెస్ రెడ్డి ఎంక్లేవ్ నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, స్థల యజమాని ఎం ఎచ్ రెడ్డి దీపక్ ప్రజలను చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన వెంచర్ బ్రోచర్, లేఔట్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు.



### ఉప్పల్ సర్కిల్ వరంగల్ హైవేకు దగ్గరగా :

మహానగరంలోని ఉప్పల్ ప్రాంతానికి కేవలం పది నిమిషాల దూరంలో ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ప్రధాన రహదారిని ఆనుకొని అన్ని రకాల అనుమతులు, సదుపాయాలతో ఈ వెంచర్ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. సొంతిల్లు నిర్మించుకునే వారికి, ప్లాట్లపై పెట్టుబడి పెట్టాలి అనుకునే వారికి అత్యంత అనువైన వెంచర్ అని ఆయన భరోసా ఇచ్చారు. రోజు రోజుకి పెరుగుతున్న జనాభాతో పాటు భూమి విలువ కూడా పెరుగుతుంది. ఇలాంటి సమయంలో భూమి మీద పెట్టుబడి పెట్టండి బంగారు భవిష్యత్ కి బాట వేయండి అని తెలిపారు. వెంచర్ ఓపెనింగ్ కొనుగోలు చేసిన వారికి ఐదు గ్రాముల బంగారం ఓపెన్ లాంచింగ్ బహుమతిగా ఇస్తున్నామని తెలిపారు.

కాచవాన్ సింగారం అతిపెద్ద వెంచరైన... దాదాపు 14 ఎకరాల లేఅవుట్లో ఈ వెంచర్ ఓపెనింగ్ కాకముందే సగానికి పైన ఫ్లాట్లు అమ్ముడుపోయాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వెంచర్ లో అండర్ గ్రౌండ్ లైటింగ్, అండర్ డ్రైనేజీ, 40 ఫీట్ 30 ఫీట్ సుందరమైన రోడ్లతో ఇరు ప్రక్కల పూల మొక్కతో వెంచర్ అందంగా ఆహ్లాదకరంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ మేయర్ అమర్ సింగ్, ప్రాజెక్ట్ పార్ట్నర్లు స్వామి, ఉదయ్ కుమార్, గౌటి స్వామి, నాయకులు, శ్రేయోభిలాషులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

